




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 22 నవంబర్ 2025


# పల్లెపోరు సందడి..

## త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలంటూ ప్రభుత్వ ప్రకటన

- ఆశావహుల్లో మొదలైన హడావిడి
-ఖమ్మం జిల్లాలో 571 పంచాయతీల్లో 8,02,691 మంది ఓటర్లు
- ఏ గ్రామంలో చూసినా పంచాయతీ ఎన్నికలపైనే చర్చ




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్న ప్రభుత్వ ప్రకటనతో పల్లెల్లో కోలాహలం నెలకొన్నది. ఆశావహులు ఇప్పటికే గ్రామాలకు చేరుకుని తమ కార్యక్రమాలను మొదలెట్టారు. అయితే రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో వారిలో అయోమయం నెలకొన్నది. గతంలో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయా..? 2లో

లక్కీ డ్రా లో 500 రూపాయలకే 30 లక్షల ప్లాటు అంటూ

# లక్కీ డ్రా కూపన్‌లు అమ్మే వారి గుట్టురట్టు..




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
విశ్వసనీయ సమాచార మేరకు స్తంభానినగర్ లో రెడ్డి బోయిన నిలయం అనే అపార్ట్మెంట్ ఫ్లాట్ నంబర్-102 లో నివాసం ఉంటున్న ఆలస్యం వినయ్ కుమార్ అనే లక్కీ డ్రా లో 500 రూపాయలకే 30 లక్షల ప్లాటు అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే సమాచారంతో ఖమ్మం 1టౌన్ ఎస్ఐ, మౌలానా ఆలస్యం వినయ్ కుమార్ ని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు ఆలస్యం వినయ్ కుమార్ ఏవినయ్ 24సం.లు ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో ఎటువంటి పర్మిషన్ లేకుండా లాటరీ స్కీం కి సంబంధించిన బుక్స్ ప్రింట్ చేపించుకొని, ఒక్కొక్క రిసిప్ట్ కి 500 రూపాయలు తీసుకుంటూ లాటరీలో గెలిస్తే మీకు ల్యాండ్ వస్తుంది అని చెప్పి మోసం చేస్తున్నాడని తెలిపారు. తన తల్లి అయిన ఆలస్యం నాగమణి పేరు మీద నేరడ 2లో

# పోలి పాడ్యమి అరటి దొప్పలతో దీపాలు

-శివాలయంలో గౌరీ పాడ్యమి
శ్రీ రాజరాజేశ్వరిఅమ్మవారికి అభిషేకం
-పోలి స్వర్గం నోము ప్రాశస్త్యం - పోలిస్వర్గం కథ




వైరా సూర్య ఆర్సి :-
వైరా లోపోలిపాడ్యమి రోజున మహిళలు యువతులు తెల్లవారు జామున లేచి నదిలో స్నానమాచరించి అరటి దోప్పల్లో దీపాలు వెలిగించి నదులు నీటికొలను చెరువులో పసుపు కుంకుమలతో కలిపి వదిలారు అరటి దొప్పములో దీపములు వెలిగించి నీటిలో వదిలిపెట్టిన ఎడల కార్తీక మాసం అంతా తెల్లవారుజామున నది స్థానం ఆచరించిన ఫలితం దక్కుతుందని దీపములు వెలిగించిన ఫలితములు కలుగునని విశ్వాసం అతివేలంతా ముచ్చటగా అరటి దోప్పల్లో నీటి అలలపై వదిలిన ఈ దీపపు కాంతులు వారి జీవితంలో అనుముకున్న చీకట్లను పారదోలి కాంతివంతం మయం చేస్తాయని అత్యంత స్వర్గానికి చేర్చే వెలుగు తీరం గా మారతాయని నమ్మకం అత్యంతభక్తిశ్రద్ధలతో తెల్లవారు జామున4గంటలనుండి అరట దొప్పలతో దీపాలు వెలిగించి నదిలో వదిలారు.కార్తీక మాసం అమావాస్య మర్నాడు వచ్చే పాడ్యమి రోజు దీపం వెలిగించి ఆమెలా స్వర్గానికి చేరుకుంటారని భక్తులు విశ్వాసం ఈ నెల రోజులు ఎలాంటినియమంపాటించకపోయినా పోలిపాడ్యం రోజు కనీసం . 30 వత్తులు వెలిగిస్తారు ఇలా చేస్తే నెల రోజులు దీపారాధన చేసిన ఫలితం దక్కుతుంది 2లో

## భారతదేశంలో 77వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం




2లో

సిపియం పార్టీ రాష్ట నాయకుడు సామినేని రామారావును హత్యచేసిన

# నిందుతులను తక్షణమే అరెస్టు చెయ్యాలి

-నిందుతులను చట్టరిత్యా తగిన చర్యలు తీసుకోవాలి.
-సీపీ కి అఖిల పక్ష పార్టీల నాయకుల వినతిపత్రం



ఖమ్మం (సూర్య బ్యూరో):
31.10.2025న ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు గారిని, తెల్లవారు జామున సుమారు ఉ. 5.30 ని.ల సమయంలో పాతర్లపాడు గ్రామంలోనే హత్య చేశారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తులు బొర్రా ప్రసాద్ (తండ్రి) వెంకయ్య, కంచుమర్తి, రామకృష్ణ (తండ్రి) బాబు, మద్దినేని నాగేశ్వరరావు (తండ్రి) నర్సయ్య, కండ్రా పిచ్చయ్య (తండ్రి) వీరయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు (తండ్రి) సీతారామయ్యతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు 2లో

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న

# సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలి



ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల, ఖమ్మం నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణపత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ తెలిపారు. విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 పరీక్ష రాసిన వారు మాత్రమే కాకుండా రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి 2లో

# లక్కీడ్రా లో 500 రూపాయలకే 30 లక్షల ప్లాటు అంటూ లక్కీడ్రా కూపన్‌లు అమ్మే వారి గుట్టురట్టు..

మొదటిపేజీ తరువాయి

గ్రామం చింతకాని మండలానికి చెందిన చింతల అనూష పేరు మీద ఉన్న 563-24 Sq.Yds స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ (D.No:4990/2024) చేపించాడు. వాస్తవానికి ఆ స్థలం విలువ అంత లేకపోయిన ముద్దాయి IKF హోమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్ నుండి తనకా లోన్ తీసుకుని, ల్యాండ్ ని 20 లక్షల రూపాయలకు కొన్నట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేపించాడు. కానీ ముద్దాయి వాస్తవానికి వారికి ల్యాండ్ అమ్మిన చింతల అనూష గారికి 7 లక్షల మాత్రమే చెల్లించినాడు. ముద్దాయి కొన్న ల్యాండ్ యందు ఒక నాలుగు గదుల రేకుల షెడ్డు కలదు. ప్రజలని ఈ ల్యాండ్ ఎక్కువ రేటు ఉంది అని నమ్మించాలని ముందు నుంచి పథకం వేసుకున్నాడు. పథకం ప్రకారం ముద్దాయి ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో 50 పుస్తకాలు "2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్ లక్కీ డ్రా, 500 రూపాయలకే 563 గజాల స్థలము తూర్పు ఫేసింగ్ గల ఓపెన్ ప్లాటు(సుమారు 30 లక్షలు విలువ)" ప్రింట్ చేయించినాడు. లక్కీ డ్రాకు సంబంధించి తను ఎటువంటి లైసెన్సు తీసుకోలేదు. ఒక్కొక్క పుస్తకంలో 100 పేజీల చొప్పున మొత్తం 50 పుస్తకాలు కలిపి 5000 పేజీలు అవుతాయి. ఒక్కొక్క పేజీ కి 500 రూపాయలు చొప్పున 5000 పేజీలకి 25 లక్షల రూపాయలు వస్తాయని ప్లాన్ వేసుకుని దీన్ని అమలు చేయడానికి, ప్రచారం నిమిత్తం మరియు టోకెన్లు అమ్ము నిమిత్తం ఒక 13 మందిని ఒక 500 రూపాయల టోకెన్ కి 50 రూపాయల చొప్పున కమిషన్ ఇస్తానని చెప్పి నియమించినాడు. నియమించుకున్న 13 మంది వ్యక్తులకు 23 లక్కీ డ్రా పుస్తకాలు ఇచ్చి మిగిలిన పుస్తకాలని ముద్దాయి వినయ్ కుమార్ తన వద్ద ఉంచుకున్నాడు. ముద్దాయి వినయ్ కుమార్ ఇప్పటివరకు 533 మందికి టోకెన్లను అమ్మి 2,66,500/- పొందినాడు. ముద్దాయి వద్ద నుంచి 27 లక్కీ డ్రా పుస్తకాలు, 533 రిసిప్టులు మరియు ముద్దాయి సెల్ ఫోన్ ని సీజ్ చేయడం జరిగింది. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరుగుతుంది.

**ప్రజలకు విజ్ఞప్తి**

ప్రజలు ఎవరూ కూడా ఇటువంటి వారిని నమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దు. ఇటువంటి వ్యక్తులకు సంబంధించిన సమాచారం మీకు తెలిసిన యెడల వెంటనే పోలీస్ డయల్-100 నంబర్ కి లేదా సమీప పోలీస్ స్టేషన్ నంబర్ కి కాల్ చేసి తెలియపరచగలరు. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి ఫోన్ నెంబర్లు గోప్య ముగా ఉంచబడతాయి.

**ముద్దాయిల వివరములు:**

A-1 : ఆలస్యం వినయ్ కుమార్ ఏవినయ్ R/o: వి.వెంకటాయ పాలెం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం.

A-2: M. వీరభద్రం R/o కైకొండాయి గూడెం.

A-3: SK. నజీర్ పాషా R/o ముదిగొండ.

A-4: T. సందీప్ R/o చర్చి కాంపౌండ్, ఖమ్మం.

A-5: P. సాయి తేజ R/o UPH కాలనీ, ఖానాపురం హవేలీ, ఖమ్మం.

A-6: ఓరుగంటి రాము.

A-7: ఇండ్ల రాజా R/o తనికెళ్ళ, కొనిజర్ల మండలం.

A-8: K. కోటేశ్వరరావు, R/o వెంకటాపురం, ముదిగొండ.

A-9: బత్తుల వీరబాబు, R/o తుమ్మలపల్లి, కొనిజర్ల మండలం.

A-10: సైదాచారి, R/o వైరా.

A-11: T. దేవా R/o మంగాపురం తండా, నేలకొండపల్లి.

A-12: M.శ్రీను R/o అల్లిపురం, ఖమ్మం.

A-13: పంది. వెంకన్న.

A-14: వెంకటేష్‌ఏ వెంకీ స్వామి R/o నాయుడుపేట, ఖమ్మం.

# సిపియం పార్టీ రాష్ట్ర నాయకుడు సామినేని రామారావును హత్యచేసిన నిందుతులను తక్షణమే అరెస్టు చెయ్యాలి

మొదటిపేజీ తరువాయి

పొడిచి అతి దారుణంగా నరికి చంపినారని, రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసినారు. రామారావు బ్రతికి ఉంటే సిపిఎం పార్టీని ఓడిరచడం సాధ్యం కాదని, రాజకీయ కక్ష్యతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని అత్యంత్య కిరాతకంగా రామారావుని హత్య చేసినారని వారు పేర్కొంటున్నారు. రామారావు హత్య జరిగి ఇప్పటికి 21 రోజులు పూర్తయింది. రామారావు భార్య స్వరాజ్యం హత్య చేసిన వారిని నేను స్వయంగా చూశాను, అని వారి పేర్లు చెప్పి పిటీషన్ ఇచ్చినా ఇంతవరకు వారిని అరెస్టు చేయలేదు. ఇది ఆందోళన కల్గించే విషయం. రామారావు నిస్వార్ధ ప్రజానాయకుడు. ఆ గ్రామంలో ఏకగ్రీవ సర్పంచ్ గా రెండు సార్లు చేశాడు. వారి సతీమణి ఒకసారి సర్పంచ్ చేసింది. వారు పేదలకు తమ స్వంత భూమిని, ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర ఉంది. సిపిఎం జిల్లా మరియు రాష్ట్ర నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుమారు 50 సం.ల పాటు పార్టీలో పని చేశారు. అనేక ఉద్యమాలు పేదలు, రైతుల పక్షాన నిర్వహించారు. గత కొంతకాలంగా స్వగ్రామంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటు పడుతున్నారు. కావున హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి, చట్టరిత్యా తగిన చర్యలు తీసుకొనవల్సిందిగా కోరారు.

శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసిన అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు బృందం కలిసిన వారిలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఎమ్మెల్సీ, సండ్ర వెంకట వీరయ్య ఎక్స్ ఎమ్మెల్యే, సత్తుపల్లి, పోతినేని సుదర్శన్ రావు, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు, కోలా లక్ష్మీనారాయణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వాళ్లతో పాటు కలిసిన బృందం , వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి,బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు ఉన్నారు.

## పల్లెపోరు సందడి.. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలంటూ ప్రభుత్వ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

లేక మారుతాయా..? అన్న అంశంపైనే చర్చ జరుగుతున్నది. కులగణన సర్వే ఆధారంగా రిజర్వేషన్లు ఉంటాయని పలువురు భావిస్తున్నారు. కాగా, జిల్లాలో ని ఏ గ్రామంలో చూసినా పంచాయతీ ఎన్నికలపైనే చర్చ జరుగుతున్నది.ఎన్నికల బరిలో ఉండేం దుకు సిద్ధమైన ఆశావహులు ఇప్పటికే గ్రామాల్లో తమ కార్యక్రమాలను ప్రారంభించి, ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## పోలి పాడ్యమి అరటి దోప్పలతో దీపాలు

మొదటిపేజీ తరువాయి



అని బ్రహ్మశ్రీ శ్రీ కేతముక్కలసురేష్ కుమార్ శాస్త్రి తెలిపారు స్త్రీలు కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోము పోలి స్వర్గం నోము. ప్రాచీనకాలం నుంచి కార్తీకమాసంలో స్త్రీలు అందరిని ప్రభావితం చేసే నోములలో పోలిస్వర్గం నోము ఒకటి. ఆశ్వయుజ అమావాస్య మొదలుకొని కార్తీక అమావాస్య వరకూ ప్రాతః కాలమేలేచి నదీ స్నానం చేసి దీపములను వెలిగించలేనివారు, ఈ పోలి స్వర్గం నాడు తెల్లవారుఝామునే లేచి నదిలో స్నానమాచరించి అరటిదొప్పలో దీపములు వెలిగించి వదిలిపెట్టిన యెడల కార్తీకమాసం అంతా తెల్లవారుఝామున నదీస్నాన బ్రాహ్మణోత్తమునలకు స్వయంపాకములు దీపదానములు చేస్తేమంచిదని తెలిపారు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో గౌరీ నక్తం మార్గశిర మార్గశిర శుద్ధ పాడ్యమి శుక్రవారం దేవాలయంలో పంచామృత లతో అభిషేకం నిర్వహించారు శివాలయంలో అభిషేకం అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు

# భారతదేశంలో 77 వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం




మొదటిపేజీ తరువాయి

రేపటి పౌరుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి పెంపొం దించడంలో (ఎన్సీసీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కృషి ప్రశంసనీయమని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ నిష్టాశర్మ అన్నారు.భారతదేశంలో 77 వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 32 మంది %NCC% విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్పర్సన్ మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో క్యాడెట్లలో నిస్వార్థ సేవ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం %NCC%ముఖ్యం లక్ష్యం మని అన్నారు. ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు, ఈ యువ బృందాలు ఆపన్న హస్తం అందించాయని, కొవిడ్-19 లాంటి సహాయక చర్యలలో ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విశ్వసనీయతకు నిదర్శనం మని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటిపేజీ తరువాయి

లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల ఎంపిక నవంబర్ 27న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ.ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ రాష్ట్రము, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ANM / MPHA(F) ట్రైనింగ్ స్కూల్ ఖమ్మం జిల్లాలో బోధించుచున్న 2025 - 2026 విద్యాసంవత్సరం బ్యాచ్ యొక్క మొదటి సంవత్సరం ప్రవేశించు (అడ్మిషన్) నిమిత్తం ఇంటరు తత్సమాన కోర్సులు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు గడువు తేదీ: 20 నవంబరు 2025 నుండి 25 నవంబరు 2025 సాయంత్రము 5.00గంటలవరకు స్వీకరించబడును. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు http://efw.tg.in వెబ్సైటు నుండి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ స్వీకరించబడును మరియు దాని ప్రతి కాపీ ని గవర్నమెంట్ ANM / MPHA(F) ట్రైనింగ్ స్కూల్ ఖమ్మం వారికీ ఇవ్వ్వవలిసిందిగా, మిగతా వివరాలకొరకు గవర్మెంట్ ANM / MPHA(F) ట్రైనింగ్ స్కూల్ కార్యాలయము నందు సంప్రదించవలసిందిగా ఇట్టి అవకాశమును విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, ఖమ్మం వారు తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,ఖమ్మం.దీని ప్రతిని అన్ని దిన పత్రికలకు ప్రచురణార్థం జిల్లా పౌర సంబందాల అధికారి ద్వారా పంపనైనది.

# వరి కోతలకు యంత్రాల కొరత

**-కోతలకు ముందుకు రాని రైతు కూలీలు**
**-వరి కోతకు కోత యంత్రలే రైతుకి శరణ్యం**
**-సమయానికి అందుబాటులో లేని కోత యంత్రాలు**
**-చేతి కందిన పంట ఇంటికి చేరేనా**
**-ఇబ్బంది పడుతున్న రైతులు**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వర్షాలు పుష్కలంగా కురిసి వరి పంట మంచిగా పండి పంట కోతలకు వచ్చాయి. వరి పంట సమృద్ధిగా పండంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరిసింది. పెనుబల్లి మండలంలో 24 వేల 59 ఎకరాలలో వరి పంట సాగు చేశారు. వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండి కోత దశకు చేరుకున్నాయి. మొంతా తుఫాన్ ప్రభావంతో కోతలు కొంత ఆలస్యం అవ్వడంతో వేరు వేరు ప్రాంతాల్లో వేసిన వరి పంట ఒకేసారి కోతలకు వచ్చాయి. తుఫాన్ వర్షాలతో భూమి తడి ఆరక కంకులు వెలి అరడంతో గింజలు రాలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడే రైతులకు ఇబ్బంది ఏర్పడింది. చుట్టుపక్కల ప్రాంతాల వరి పంటలు మొత్తం ఒకే సారి కోతకు రావడంతో వరి కోత యంత్రాల కొరత ఏర్పడింది. గతంలో వరి కోతలకు ఆయా గ్రామాల స్థానిక కూలీలు అందుబాటులో ఉండేవారు. వరి కోత మిషన్లు అందుబాటులోకి రావడంతో వరి కోతకు రైతులు యంత్రాలకు అలవాటు పడి వాటికే మొగ్గు చూపుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పంటను యంత్రాల ద్వారా పంటను కోతలు జరపడంతో రైతు కూలీలను రైతులు మరిచిపోయారు. అన్ని ప్రాంతాలలో వరి పంట కోతకి వచ్చి యంత్రాల కొరతతో పాటు వున్నా కొంతమంది కూలీల కొరత కూడా ఏర్పడింది. పూర్తి స్థాయిలో కోతకు వచ్చిన పంట కోత ఆలస్యం అయ్యే కొద్ది రైతులకు గుబులు రేపుతుంది. సరైన సమయంలో కోత పూర్తి కాకపోతే గింజ నేల రాలి నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోత యంత్రాల కొరతతో ఇదే అదునుగా యంత్రాల యజమానులు కోతకు భారీగానే యంత్రాల అద్దెను అమాంతం పెంచి రైతులను డిమాండ్ చేస్తున్నారని చెబుతున్నారు. గత ఏడాది గంటకు 1500 రూపాయలు ఉంటే నేడు 2500 నుండి 3500 వరకు డిమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వారు చెప్పినట్టే ముగ్గు చూపిన సరిపోను యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో మరోపక్క వాతావరణ శాఖ ప్రకటనలతో పంట ఇంటికి చేరేనా అని రైతుకు కంటి మీద కునుకు లేకుండా పోయింది.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్..

**-సినీ నటుడు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి**
**-ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చెట్లే సమస్త జీవకోటి మనుగుడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మాజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉండన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లూ చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుణాయాది, సరిపూడి సతీష్, మట్టా సతీశ్ పాల్గొన్నారు.

## శ్రీను అమర్ హై...జోహార్ శ్రీనివాస్...

**-శ్రీను భౌతిక ఖాయానికి నివాళులర్పించి పాడే మోసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్.**
**-పిఆర్ఓ శ్రీను చివరి ప్రయాణంలో అండగా నిలిచిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





పిఆర్ఓ శ్రీను ఆకస్మిక మరణం పీఆర్వో సంఘాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. పి ఆర్ ఓ శ్రీను.. ఇక లేడు అనే పదం శోక తప్త హృదయంతో ఈ బాధాకర సమయంలో తన వ్యక్తిగత వేదనను దిగమింగు కుంటూ, తన దగ్గర పని చేసిన వ్యక్తి అన్న అనుబంధంతో, శ్రీనును కుటుంబ సభ్యుడిగా భావించి, చివరి ప్రయాణానికి సంబంధించిన ఆఖరి మజిలిలో భాగంగా శ్రీను పార్థివదేహాన్ని మహా ప్రస్థానం వరకు స్వయంగా పాడే మోసి దహన సంస్కార కార్యక్రమాన్ని స్వయంగా దగ్గరుండి చూసుకుని నిర్వహించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ చూపిన మానవత్వం అందరి హృదయాలను లోతుగా తాకింది.సహోద్యోగిగా కాదుమనిషిగా, తన మనిషి అన్న బంధంతో, ఇంటి వాడిలా ప్రతి బాధ్యతను తన భుజాలపై వేసుకుని, సకలం తానే అవుతూ నిర్వహించిన ఈ సేవ పిఆర్ఓ సంఘానికీ, స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్‌కీ ఎంతో కృతజ్ఞతాభివందనలు తెలియజేయడానికి కారణమైంది.శ్రీను చివరి ప్రయాణంలో చూపిన ఈ మానవత్వపు అండ అందరికీ నిలిచిపోయే జ్ఞాపకంగా మిగిలింది.

## గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని

## మంత్రి తుమ్మలకు, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

**- అందించిన గంగపుత్ర సంఘం ఖమ్మం జిల్లా నాయకులు**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని ఖమ్మం జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో గంగపుత్ర సంఘ భవనానికి స్థలం కేటాయించాలని, గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకరించాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు ఇస్తున్న విధంగా ఆసరా పింఛను వర్తింపజేయాలని, 18 సంవత్సరాలు నిండిన గంగపుత్ర యువకులకు బేషరతుగా స్కిల్ టెస్ట్ లేకుండా సభ్యత్వాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఏర్పాటు చేయాలని, చేపల మార్కెట్లు ఉచితంగా కేటాయించాలని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి దొంగ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం సొసైటీకి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయాలని కోరారు. గంగపుత్రులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని మంత్రి తుమ్మలకు వినతి . ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడినటువంటి బెస్తలకు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బెస్తలకు టికెట్లు కేటాయించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర అధ్యక్షుడు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య వంగాల వెంకట్, నాయకులు కందర బోయిన మురళి, కన్నం రమేష్, గోధుమల శ్రీనివాసరావు, కన్నం నరేందర్, మోసం యుగంధర్, సోమనబోయిన కుమార్, డోలి ప్రేమ్ సాగర్, సింగరపు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి**

**-రఘునాధపాలెం మండలం వివి పాలెం లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**రఘునాథపాలెం, సూర్య మేజర్ న్యూస్:**

సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మం జూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చే లోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు.



పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ, టాలెంట్, ట్రాన్స్ఫర్మేషన్ -I4TY Ideathon 2025

## -ప్రియదర్శనీ మహిళల కళాశాలలో




**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

శుక్రవారం నాడు టాస్క్ ఆధ్వర్యంలో ఐ4 టివై ఐడియా తాన్ I4TY Ideathonకార్యక్రమాన్ని, కళాశాల విజయవంతంగా నిర్వహించబడింది. ముందుగా ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ప్రారంభించి మాట్లాడుతూవిద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, మరియు నవీన ఆలోచనలకు ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని, 21వ శతాబ్దంలో విజయానికి కావలసిన ముఖ్య గుణాలు వినూత్న ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యవస్థాపక మనస్తత్వం విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతాయని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టాస్క్ ఆధ్వర్యంలో తమ కళాశాలలో నిర్వహించినందుకు టాస్క్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ టెక్నాలజీ రోజురోజుకూ మార్పులను ఎదుర్కొంటున్న ఈ కాలంలో, పర్యావరణం, ఆరోగ్యం, వ్యవసాయం, సైబర్ సెక్యూరిటీ, మరియు సొసైటీ డెవలప్మెంట్‌కు సంబంధించిన సమస్యలకు విద్యార్థులు సాంకేతిక పరిష్కారాలు సూచించడం ఎంతో గర్వకారణమని, విద్యార్థులు సంప్రదాయ పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రశ్నించే ఆలోచన, సృజనకర్తగా ముందుకు సాగాలనే దృక్పథం విద్యార్థుల్లో ఈ ఐడియాతాన్ ద్వారా నేర్చుకోవడం జరుగుతుందని, మరియు భారత ప్రభుత్వం ఉత్తమ ఆవిష్కరణలకు ఫండింగ్ కూడా ఇస్తుందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ప్రతినిధి బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, టెక్నాలజీ ప్రతి రంగంలో కీలక స్థానం సాధిస్తోందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలు నేర్చుకోవడం కాకుండా, వాస్తవ



సమస్యలు గుర్తించి వాటికి ఆచరణలో పనిచేసే పరిష్కారాలు అందించగలగడం అత్యవసరమని, విద్యార్థుల్లో వచ్చిన ఈ సృజనాత్మక ఆలోచనలు భవిష్యత్‌లో స్టార్ట్అప్స్, ప్రాజెక్ట్ ఇన్నోవేషన్స్, మరియు ఇండస్ట్రీ ఒప్పందాలకు మార్గం సుగమం చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు కేవలం పోటీ తత్వం కాకుండా, గుర్తింపు, అధ్యయనం, టీమ్ వర్క్, కమ్యూనికేషన్, మరియు ఆవిష్కరణ మనస్తత్వాలను,అభివృద్ధి చేసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి టెక్నాలజీ ప్రపంచంలో, కేవలం పాఠ్యాంశాలు నేర్చుకోవడం సరిపోదు, సమస్యలను గుర్తించడం, వాటికి సరైన పరిష్కారాలను సాంకేతికంగా రూపొందించడం, మరియు వాటిని సమర్థవంతంగా ప్రదర్శించడం విద్యార్థుల భవిష్యత్తు కెరీర్‌లో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ప్రతినిధులు హరికృష్ణ రాష్ట్ర కోఆర్డినేటర్, శైలజ మేనేజ్మెంట్ ట్రైనీ, కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వారి మన్మోహన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు, కోర్ కమిటీ మిత్రులకు విజ్ఞప్తి






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

టియూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం ఈనెల 22 శనివారం ఉదయం 11 గంటలకు ఖమ్మం ఆర్టీసీ కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న డీ పి ఆర్ సి భవనంలో జరుగుతుంది. ఈ సమావేశంలో మన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలిగారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకట్రావు రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు , సామినేని మురారి జిల్లా ఎక్సఫిషియో సభ్యులు వనం వెంకటేశ్వర్లు , ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు. యూనియన్ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, కోర్ కమిటీ మిత్రులు అందరూ సకాలంలో సమావేశానికి హాజరై జయప్రదం చేయగలరని విజ్ఞప్తి.

# శివాలయంలో అన్నదాన వితరణ

## -పాల్గొన్న మేయర్ నీరజ, కార్పొరేటర్ మక్బూల్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

గౌరీ ఆర్యామిని పురస్కరించుకొని శ్రీ అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం భక్త మండల ఆధ్వర్యంలో ఎస్పీ ఆఫీసు రోడ్డు సుగుల వారి తోటలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగర మేయర్ పి నీరజ, కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కార్తీక మాసం చివరి రోజు గౌరీ పాడ్యమి సందర్భంగా అన్నదాన వితరణ చేయడం మహా గొప్ప విషయమని భక్త మండ లని అభినందించారు. శివుడికి నెల రోజుల పాటు చేసిన పూజలు దీపారాధనలు ఈ ఒక్కరోజు చేస్తే అంత పుణ్యం లభిస్తుందని వివరిం చారు. కార్యక్రమంలో చారు గుండ్ల వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, అజిత, పార సత్యనారాయణ పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా టెలి కమ్యూనికేషన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**

శుక్రవారం రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కళ్లెం శేషి రెడ్డి, భద్ర చారి పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు వివి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సత్తుపల్లి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి వి వి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పి రామకృష్ణ(10వ), కె జాహ్నవి(9వ), ప్రీతి షారోన్ (8వ) లు ప్రథమ స్థానం సాధించినారు. వీరిని గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అంజయ్య మరియు సత్తుపల్లి విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు చేతులు మీదగా షీల్డ్ ,ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది.విజేతులను వివి విద్యాలయం స్కూల్ కరెస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి , ప్రిన్సిపాల్ గోరంట్ల వంశీకృష్ణ , స్కూల్ సైన్స్ టీచర్ మానస మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించినారు . ఈనెల 28వ తారీకు ఖమ్మం నందు జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు సత్తుపల్లి మండలం తరపున ఈ చిన్నారులు పోటీలలో పాల్గొనడం జరుగుతుంది అని పాఠశాల వారు తెలియజేసినారు.

## చెకుముకి సైన్స్ పోటిల్లో రమేష్ స్కై స్కూల్ ప్రతిభ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి సైన్ సంబరాల్లో మండల స్థాయిలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థిని ఇనపాల సహస్ర 10వ తరగతి, సర్ఫరాజ్ అలీ 9వ తరగతి, నల్లమోతు నిహితశ్రీ ఎనిమిదో తరగతి పాల్గొని మండల స్థాయి ప్రథమ బహుమతి గెలుచుకుని జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక అయ్యారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కురువేటి లలిత భవాని, ప్రిన్సిపాల్ కురువేటి రమేష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ నిమిత్తం ఖమ్మం జిల్లాకు నియమించిన యం. అపూర్వ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగాకలిసి పూలమొక్కను అందించారు

## చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు

**– ఘనంగా పసుపులేటి మహేత్ పుట్టినరోజు వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ప్రైమరి పాఠశాల బాల బాలికలకు జామెంట్రి బాక్స్ లను ఉచితంగా పంపిణి చేశారు. తెలంగాణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చలసాని ఝాన్సీ రాణి తను చదువుకున్న విఎం బంజర్ లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలలో తన మనవడు పసుపులేటి మహేత్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాల బాలికల మధ్య భారీ కేకుని కత్తిరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాల బాలికలకు స్వీట్లు బిస్కెట్లు తో పాటు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలసాని ఝాన్సీ మాట్లాడుతూ... తాను చదువుకున్న పాఠశాలలో చిన్నపిల్లల మధ్య తన మనవడి పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరుకావాలని శ్రద్ధగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలని తెలిపారు. నాలుగు సంవత్సరాలు క్రితం స్కూలుకి ఎల్ఈడి టీవీని వితరణ చేసానని పాఠశాలకు అవసరమైన సామాగ్రిని భవిష్యత్తులో పొందుపరచడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, అధ్యాపకులు కంచర్ల వెంకటేశ్వరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగ గిరిజాపతి, వంగా దామోదర్, మేకతోటి కాంతయ్య, వంగా సురేష్, భూక్యా ప్రసాద్, భూక్యా పుల్లయ్య, జిజ్జారపు పుల్లయ్య, రామారావు, పానేం జ్యోషి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించాలి

**–జిల్లా స్థాయి చెకుముకి పరీక్షలకు ఎంపిక**

**సింగరేణి(కారేపల్లి నవంబర్21)**



విద్యార్థులకు క్రింది స్థాయి తరగతులను నుండే శాస్త్రీయ అవగాహన కల్పించాలని జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి,గుత్తా ఫణికుమార్‌లు అన్నారు. శుక్రవారం కారేపల్లి మోడల్ స్కూల్‌లో టెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సమాజం వెనకబాటుకు మూఢ విశ్వాసాలు కారణమవుతున్నాయన్నారు.సామాజిక అభ్యుదయానికి సైన్స్ ద్రోహతపడుతుందని తెలిపారు.విద్యార్థులతో పోటితత్వం, నైపుణ్యాలను పెంపొందిస్తే ఆదర్శవంతుల్కెన పౌరులుగా ఎదుగుతారన్నారు.ఈ మండల స్థాయిలో పోటీలలో మోడల్ స్కూల్,బాజుమల్లాయిగూడెం, డీఏవీ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ స్థానం లో నిలవటంతో పాటు జిల్లా స్థాయి టెకుముకి పోటీలకు అర్హత సాధించారు. రెండో స్థానంలో కారేపల్లి హైస్కూల్,మైనార్టీ గురుకులం,తృతీయ స్థానంలో కోమట్లగూడెం హైస్కూల్, కారేపల్లి కేజీబీవీ విద్యార్థులు నిలిచారు.విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు .ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్,విశ్రాంత ఉపాధ్యాయుడు బాలినేని వెంకటరెడ్డి, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## చెకుముఖి పోటీల్లో కల్లూరు మండల విద్యార్థుల ప్రతిభ

**కల్లూరు నవంబర్ 21 (సూర్య న్యూస్)**



జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జన్మదినమైన నవంబర్ 7 నుండిడిసెంబర్ రెండో వారం వరకు వివిధ స్థాయిల్లో చెకుముఖి సంబరాలను నిర్వహిస్తుంది. దీనిలో భాగంగానే నవంబర్ 7న పాఠశాల స్థాయిలో ఖమ్మం జిల్లాలోని సుమారు 400 ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, మోడల్ ఉన్నత పాఠశాలల్లో సుమారు 40,000 మంది విద్యార్థులకు చెకుముఖి పోటీలు నిర్వహించారు. శుక్రవారం జిల్లాలోని 20 మండలాలు, ఖమ్మం సిటీలోని మూడు జోన్లు మొత్తం 24 చోట్ల మండల స్థాయి సంబరాలు నిర్వహించడం జరిగింది.

కల్లూరు మండలంలో పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు లో మండల స్థాయి సంబరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య ,బత్తుల శశ్రీనివాస్, నాగలక్ష్మి ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె విజయ్ కుమార్ పాల్గొని శాస్త్రీయ పరిశోధనలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు కీ శే రాయల స్వరాజ్యం మెమోరియల్ పేరిట రాయల నాగేశ్వర రావు, శ్రీదేవి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ పోటీ పరీక్ష లో–1. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలోప్రథమ బహుమతి జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల నుండిఆర్ శివ నందిని,

బి నవ్య ,శ్రీ దుర్గ,బి తేజస్వని పొందగా పాఠశాల.ద్వితీయ బహుమతి జడ్పీ ఎస్ఎస్ చంద్రుపట్ల పాఠశాల నుండి ఆర్ సాయి వెన్నెల,కె శ్రీధర్, బి తేజస్విని పొందారు.తృతీయ ని జెడ్పీఎస్ఎస్ చిన్న కోరుకొండి పాఠశాల నుండి ఐ త్రిష,ఎన్ అభిషేక్,కె శాన్వి పొందారు.2. ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగం లోప్రథమ స్థానం ని బాలాజీ పాఠశాల నుండియస్ అశ్విన్ రెడ్డి,ఎం నాగ చైతన్య,ఎం హర్షిత లు పొందారు.ద్వితీయ స్థానం ని తెలంగాణ గ్రామర్ పాఠశాల నుండిఇ సాయి కృష్ణ,ఎన్ సుధీక్ష,ఎం జస్వంత్ లు పొందారు.తృతీయ స్థానం ను విజ్ఞాన పాఠశాల నుండి పి సింధు,ఎం డి అబ్దుల్ నజీద్,యస్ పూజిత లు పొందారు.3. రెసిడెన్షియల్ పాఠశాల విభాగం లోప్రథమ స్థానం ని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల నుండిఎం షాలిని దేవిఐ పల్లవిటి విద్య లు పొందారు.జిల్లాస్థాయి పరీక్ష నవంబర్ 28న ఖమ్మంలో నిర్వహించినున్నారు. రాష్ట్రస్థాయి పోటీలు కరీంనగర్ లో డిసెంబర్ 12 నుండి 14 వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కల్లూరు మండల అధ్యక్షులు అలెగ్జాండర్, ప్రధాన కార్యదర్శి జి సుధీర్, ఎం సత్యం, ఎస్ శ్రీనివాస రెడ్డి, ఎస్ వి నాగమణి, వి శ్రీనివాస రావు, కె జ్యోతి, ఎస్కే షకీరా, నాగేశ్వర రావు, శ్రీనివాస్, రమాదేవి, రాంబాబు, వై రాంబాబు, కె పుల్ల రావు మరియు మండలం లోని ఇతర సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జెవివి మండల అధ్యక్షులు అలెగ్జాండర్ పోటీ లో పాల్గొన్న విద్యార్థుల పాఠశాల ఉపాధ్యాయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు జిల్లా స్థాయి లో మంచి ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయి కి వెళ్లాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# చట్టబద్ధంగా అన్ని సౌకర్యాలతో నిర్మాణం జరుగుతుంది

-నూతన బిల్డింగ్ యజమాని స్పష్టీకరణ
-తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ హాస్టల్ అనుకొని ఉన్నటువంటి వైన్ షాపు
- ప్రస్తుతం ఇప్పటికీ అదే స్థానంలో కొనసాగుతూనే ఉంది.
- పాఠశాలలకు హాస్టళ్లకు దూరంగా ఉండాలని నియమ నిబంధనలను కనీసం పట్టించుకోకుండా వైన్ షాప్ నిర్మాణం చేసి మద్యం వ్యాపారం చేస్తున్న ప్రస్తుత నాయకులకు ఈ తప్పులు కనిపించడం లేదా

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం పరిసర ప్రాంతా ల్లో నిర్మాణంలో ఉన్న కొత్త మద్యం దుకాణం చట్టబద్ధంగా, ప్రభుత్వం సూచించిన నిబంధన లకు అనుగుణంగా, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక వసతులతో సిద్ధమవు తున్నాయని వైన్ షాపు యజమానులు స్పష్టం చేశారు. దుకాణాలకు వచ్చే ప్రతి వ్యక్తికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేలా విశాల పార్కింగ్, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, పరిశుభ్రత, సరైన లైటింగ్, తాగునీటి సదుపాయాలు, నియంత్రిత ప్రవేశ ద్వారాలు వంటి అన్ని ప్రమాణాలు కచ్చితంగా అమలు చేస్తూ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ఎక్సైజ్ శాఖ మరియు ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి నియమాన్ని పూర్తి స్థాయిలో పాటిస్తూ, అన్ని అనుమతులు మరియు లైసెన్సులు పొందిన తర్వాతే నిర్మాణం ప్రారంభించామని యజమానులు పేర్కొన్నారు. నియమ నిబంధన లకు వ్యతిరేకంగా దుకాణాలు నిర్వహిస్తున్నారన్న ప్రచారాలు పూర్తిగా వాస్తవం కాదని, కొన్ని పత్రికల్లో వచ్చిన ఆరోపణలు కూడా పూర్తిగా నిరాధారమైనవేనని వారు ఘాటుగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూ ర్వకంగా కొన్ని వర్గాలు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని, తమ నిర్మాణాలు పారదర్శకతతోనే జరుగుతున్నాయని చెప్పారు. అధికారుల పర్యవేక్షణలో ప్రతి దశ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుండగా, భవిష్యత్తులో వినియోగదారులకు మరింత సౌకర్య వంతమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని సమకూరుస్తున్నామని తెలిపారు. "తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ హాస్టల్ గోడలకు అనుకొని ఉన్నటువంటి వైన్ షాపు ప్రస్తుతం ఇప్పటికీ అదే స్థానంలో కొనసాగుతూనే ఉంది. పాఠశాలలకు హాస్టళ్లకు దూరంగా ఉండాలని నియమ నిబంధనలను కనీసం పట్టించుకోకుండా వైన్ షాప్ నిర్మాణం చేసి మద్యం వ్యాపారం చేస్తున్న ప్రస్తుత నాయకులకు ఈ తప్పులు కనిపించడం లేదా అని వారు ఘాటుగా స్పందించారు. కాగా నూత నంగా నిర్మించిన నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉందని ప్రచారం చేస్తున్న నాయకులు గత పది సంవత్సరాల నుంచి అనేక తప్పులు చేసిన మీరు నేడు మరి ఇంకో తప్పు చేయటానికి తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో అవాస్తవాలను ప్రచురించి మేము శుద్ధపూసలం సత్యసాయి బాబులం అని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని వారు నిలదీస్తున్నారు . త్వరలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా దుకాణాలు పూర్తిగా సిద్ధమవుతాయని, బిల్డింగ్ యజమానులు నమ్మకం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీఎస్వో



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 21)మండలంలోని ధాన్యం కొనుగోల్ కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలోని కారేపల్లి, మాధారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆయన కేంద్రాలలో ధాన్యం రాశు ల తేమ శాతాన్ని పరిశీలించారు.కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను, పరికరాలను తనిఖీ చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కాంటా పెట్టించి వెంటనే కేంద్రాలకు కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. మిల్లులకు పంపిన రైతుల వివరాలను ఎప్పటి కప్పుడు టాబ్ ఎంట్రి చేయాలని ఆదేశించారు. ధాన్యం పైకం వెంటనే రైతు ఖాతాలలో జమ చేయటం జరుగుతుందన్నారు. డీఎస్వో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, సివిల్ సప్లయి ఆర్ఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి

**- రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్



సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వరరావు, అమర బోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీ రఘురాం రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి గ్రామం(కారేపల్లి) లో ముదిరాజ్‌ల ర్యాలీ..

**-ఏజన్సీ ప్రాతాలలో ముదిరాజ్‌లకు సభ్యత్వం ఇవ్వాలి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 21)ప్రపంచ మత్స్యకారుల దినోత్స వం సందర్భంగా కారేపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి పెద్ద చెరువు వద్ద ముదిరాజ్ సంఘం జెండాను ఎగరవేసి అక్కడి నుండి మోటర్ సైకిల్ ర్యాలీ తీశారు. ఈసందర్భంగా సింగరేణి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు తురక సాంబయ్య ముదిరాజ్ పేరుపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బుడిగ సత్యనారాయణలు మాట్లాడుతూ చేపల వేట వృత్తిగా జీవిస్తున్న ముదిరాజ్‌లకు ఏజన్సీలో మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఉచిత చేప పిల్లల పంపిణి బదులు నగదు బదిలీ చేయాలన్నారు.ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకుందామని తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తురక నారాయణ,రామకోటి, గంగరబోయిన సత్యం, పెద్దమ్మ సత్యనారాయణ, చింతల సంపత్,గొడుగు శ్రీను,అక్కుల రామకృష్ణ, తురక రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ స్థానంలో త్రివేణి

## -చెకుముకి టాలెంట్ టెస్ట్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షిత్ ఎనిమిదో తరగతికి చెందినవిజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి



భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు కల్లూరుకి ఎమ్మెల్యే దంపతులు

**కల్లూరు నవంబర్ 21( సూర్య న్యూస్)**




సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ నేడు కల్లూరు మండలంలో పర్యటించను న్నారు. అందులో భాగంగా చిన్న కోరుకొండి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 22 నవంబర్ 2025


## పీడిత ప్రజలకు ఎర్రజెండా అండ

- కొత్త గనులు స్థాపించి ఇల్లందు కు పునర్ వైభవం తేవాలి
- భారత గడ్డపై సిపిఐ కివందేళ్లు
- సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కె.సాంబశివరావు

12లో







### కమ్యూనిస్టుల ఐఖ్యతతోనే
# బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట

## మతోన్మాదాన్ని తరమికొట్టకుంటే దేశం అదోగతి పాలు

**మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐఖ్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహ పిలునిచ్చారు.**

- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర
- ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం
- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి
- సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ కావాలి
- ఐదు లక్షలమందితో ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ
- కూనంనేని, బాలనర్సింహ

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

సిపిఐ శతవంసత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలం లోనికి ప్రవేశించింది. నాయకుల గూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, నెల్లికంటి మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమాతల చిచ్చు రేపుతూ ఐఖ్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకంపై ఉన్న ఏకైక పార్టీ అని చెప్పారు. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు.మిగతా 8లో

# దేశంపై మతోన్మాద భూతం

## తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే

- మరోవందేళ్లు కూడా ప్రజలతో మమేకం
- బూటకపు ఎన్ కౌంటర్లతో మావోయిస్టులను చంపడం సరికాదు
- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేపట్టాలి
- కూనంనేని, చాడ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

దేశంపై మతోన్మాద భూతం రాజ్యమేలుతోంది, ఎర్రజెండాలన్నీ ఏకమై ఆ కాషాయి భూతాన్ని తరమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా జోడాఘాట్లో ప్రారంభమైన బస్సు జాత మహబూబా బాద్ జిల్లా మీదుగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాజీవ్ నగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా ఇల్లెందు పట్టణంలోని చేరుకుని పాతబస్టాండ్ సెంటర్ వద్ద సభ నిర్వహించారు. మిగతా 11లో



### సీఎం పర్యటనకు
# ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)**

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎట్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్య మంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్,



## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే 'చెకుముకి'

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** పాఠశాలస్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు జి హెచ్ ఎస్ టేకులపల్లి హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిహెచ్ఎస్ టేకులపల్లి ఇంగ్లీష్ మీడియం లోని విద్యార్థినిలు ఎస్ హర్షిత, ఎండి జవేరియా, కే షణ్ముఖి, జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి తెలుగు మీడియంలో నీ విద్యార్థులు పి సాయి తేజ్, ఎస్ లాస్య, బి అకిరణనందులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి స్వరూప, పార్వతి, ఎం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు



**మణుగూరు ఆర్ సి,సూర్య |(మేజర్ న్యూస్)** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనగా ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ బొంబాయి కాలని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో లో ఎక్సెలెంట్ ఈ.ఎం హై స్కూల్ బొంబాయి కాలని కీ చెందిన విద్యార్థులు యేశ్విత, సంహిత, లోహిత్. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్ని ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను మణుగూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ. నాగశ్రీ,డాక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకు ముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల ప్రతిభను గుర్తించవచ్చని సూచిం చారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ యాజమాన్యం, విద్యార్థులను చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ మణుగూరు మండల కో ఆర్డినేటర్ మీరా హుస్సేన్ అభినందనలు తెలిపారు.

# కమ్యూనిస్టుల ఐఖ్యతతోనే బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)



ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో మందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరవు, ఎం బాలమల్లేశ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాల గర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పడేపడే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధించిన 2026 మార్చి నెలాఖ గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. ప్రక్కనే ఉన్న పాకిస్థాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు. మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రథం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. కమ్యూనిస్టుల పని అయిపోయింది అంటూ అవకాలు చెవాకులు పేలిన వారి నోళ్లు మూతపడేలా, కనీవినీవిరుగరని రీతిలో ఈ శతవసంత ముగింపు సభ జరగనుందన్నారు. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడు నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు ఎస్వీ రమణమూర్తి, నెరేళ్ల రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత, పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా మారిన ఐటిడిఏ పిఓ

- **విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకే ఉద్దీపకం వర్క్ బుక్**
- **పినపాకలో జిపిఎస్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ**

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

గిరిజన విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికే ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం పినపాక మండలంలోని రామాంజనేయపురం, దుగినేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల,వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, ముఖ్యంగా చదువులో వెనుకపడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలన్నారు. పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్–2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం, రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా



ఇంగ్లీషు, గణితం కు సంబంధించిన ఉద్దీపకం వర్క్ బుక్స్–2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు అర్థం చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉద్దీపకం వర్క్ బుక్ –2 నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో పిల్లలకు తప్పనిసరిగా ప్రతి అంశం తెలిసేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ముత్తయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయం
# చిన్నారి అరుదైన రికార్డు

- నాలుగేళ్ల వయసులో భగవద్గీత అధ్యాయాలలో దిట్ట
- విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారికి సిఫారు్స



**భద్రాచలంఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలంలోని ప్రముఖ విద్య సంస్థ క్రాంతి విద్యాలయం చెందిన ఎల్కేజీ చదువుతున్న వరద శ్రీ ఎన్వీ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. నాలుగు సంవత్సరాలు వయసులోనే భగవద్గీతలోని రెండు అధ్యాయాలను అవలీలగా వల్లిస్తూ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి దృష్టిలో పడింది. ఈ క్రమంలో ఈ చిన్నారికి జిల్లాలోని అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు అవార్డును హైదరాబాదులో అందించనున్నారు. ఇదే క్రమంలో ఈ వయసు వారు ఎన్ని అధ్యాయాలను చెప్పారనే విషయంపై ప్రపంచ రికార్డ్ అందించే సంస్థలకు విశ్వ గురు వారు పరిశీలనకు పంపించడం జరిగింది. స్థానికంగా స్టేషనరీ షాపును నిర్వహిస్తున్న సతీష్ లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద పాప శ్రీనిధి చిన్న వయసు నుంచి భగవద్గీతలో పట్టు సాధించింది. ప్రస్తుతం 8 అధ్యాయాలు వరకు అవలీలగా వల్లిస్తుంది. ఈ క్రమంలో శ్రీనిధికి కూడా ఎన్నో అవార్డులు రివార్డులు దక్కాయి. మరోవైపు ఆమె చెల్లి ఎన్వి 4 సంవత్సరాలకి భగవద్గీతపై పట్టు సాధించి భగవద్గీత గొప్పదనాన్ని పదిమందికి తెలిపే ప్రయత్నంలో తన అక్కతో పాటు తన వంతు కృషి నిర్వహించటం అభినందనీయం. ఎన్వీ కృషిని ప్రపంచ రికార్డుల నమోదు చేసే సంస్థలు గుర్తించాలని భావిస్తున్నట్లు క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత తెలిపారు. వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన స్కిల్స్ ఉంటాయన్నారు. వాటిని గుర్తించి అభివృద్ధి చెందేందుకు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలతో కలిసి పని చేయాలని కోరారు.

# సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు

- చెకుముకి టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ
- విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఏడూళ్ల బయ్యారం ఎక్సలెంట్ భాషా హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ఎక్సలెంట్ భాష హైస్కూల్ విద్యార్థులు త్రిశాంత్, హేమశ్రీ, శ్రీలేఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హైస్కూల్ కు చెందిన విద్యార్థులకు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు.చెకుముకి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించవచ్చని ఈ టెస్టులు



నిర్వహించిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహుకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రశంసించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పినపాక మండల కన్వీనర్ బి రాంబాబు పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- లో వోల్టేజ్ సమస్య లేకుండా 5 ఎంవిఎ బూస్టర్లు ఏర్పాటు
- కొత్త సబ్ స్టేషన్లకు స్థల సేకరణ
- వినియోగదారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి హామీ
- ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యం అని, లో వోల్టేజ్ సమస్య లేకుండా గుండాల, ఆళ్లపల్లి సబ్ స్టేషన్లలో 5 ఎంవిఎ బూస్టర్లు ఏర్పాటు చేశామని,వీటి ఏర్పాటు తో ఎటువంటి లో వోల్టేజ్ సమస్య ఉండదని, వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంతోపాటు లింగ గూడెం, సాయనపల్లి, ముత్తాపురం, మామకన్ను గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వ్యవసాయ సర్వీసుల మంజూరుకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . వీలైనంత త్వరగా మంజూరుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడ అంతరాయం లేకుండా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.సాయనపల్లి ,ముత్తాపురం కొత్త సబ్ స్టేషన్ లకు స్థల సేకరణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థల సేకరణ పూర్తికాగానే సబ్ స్టేషన్ లను నిర్మించి ప్రారంభిస్తామని అన్నారు. మామకన్ను సబ్ స్టేషన్ లో సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అవసరమైన సదుపాయాలు అన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అం దించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మహేందర్, అనిల్ కుమార్, రంగస్వామి, కృష్ణ, జీవన్ కుమార్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, జగదీష్, నజీర్, రమేష్, నగేష్ పాల్గొన్నారు.




## సిఐటియు జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి..

**-జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 23,24 తేదీలలో మణుగూరులో జరుగుతున్న సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది . పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరులో సిఐటియు జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ,సింగరేణి అభివృద్ధికి కొత్త గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విస్తారంగా గనులు, ఖనజాలు ప్రకృతి సంపద నీటి వనరులు ఉన్నాయని వీటిని వినియోగించే ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాను బహుముఖంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు.సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సాంబశివరావు, పాల్గొన్నారు .

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదు..
- విగ్రహం ఏర్పాటుకు అధికారులు పార్టీ నేతలుచొరవ చూపాలి
- మాజీ,తాజా ఎమ్మెల్యేలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి
- భద్రాద్రి జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ డిమాండ్..

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని భద్రాద్రి జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు విజ్ఞప్తి చేశారు. గతంలో మాజీ, తాజా ఎమ్మెల్యేలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ ఇచ్చిన విషయము అందరికి తెలిసిందే.ఈ క్రమంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తీసుకురావడం జరిగిందని, భద్రాచలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం స్థానంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాట్లు అన్ని పూర్తి చేసేమని తెలిపారు.రాజకీయ నేతలు, జిల్లా కలెక్టర్ సైతం కూడ అనుమతితో బిపిఎల్ ఓ కాంట్రాక్టర్ కు కాంస్య విగ్రహం తయారీ బాధ్యత వప్ప చెప్పినట్లు ప్రకటించారు.కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మాజీ, ఎమ్మెల్యే పొదెం వీరయ్య.తాజా ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని, వెంటనే అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని అయన కోరారు.దళిత సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకు గానే చూడ వద్దని దళితులకు,సబండ వర్గాలకు సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేవుడన్నారు. భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ కాంస్య



విగ్రహాన్ని ఏర్పాటు కు మాజీ తాజా ఎమ్మెల్యేలు ముందుకు రావాలని కోరారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఎక్స్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఎంపీ బలరాం నాయక్, అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయని నేపథ్యంలో దశల వారి పోరాటం చేయడానికి దళితులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



## గాజుల గూడెం పాఠశాల విద్యార్థులకు వస్తు సామాగ్రి వితరణ

**-సహకార వారోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమం**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

-సహకార వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీ సామాగ్రి వితరణ చేసింది. కేటీపీఎస్, బీటీ పీ ఎస్, వై టి పి ఎస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధి గాజుల గూడెం ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు బెంచీలు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్షులు నూనావత్ కేసులాల్,వైస్ ప్రెసిడెంట్ వల్ల మల్ల ప్రకాష్ రావు, సెక్రటరీ ఎస్ ప్రశాంత్, కోశాధికారి వి రఘుకృష్ణ, డైరెక్టర్లు దానం నరసింహరావు, బి మహేందర్, డి నాగేశ్వరావు, కె నాగేశ్వరావు, డి శ్రీనివాస రావు, టి అనిల్, డి వీరమణి, ఆర్ స్పందన, సిద్దెల హుస్సేన్ లు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో సైతం కొనసాగించాలని పాలకవర్గం సంకల్పించినట్లు అధ్యక్షులు కేసులాల్ తెలిపారు.



## ఘనంగా గారపాటి సూర్యనారాయణ జన్మదిన వేడుకలు

**-అయ్యప్ప మాలదారులకు బిక్ష ఏర్పాటు**

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపల్లి మాజీ ఉపసర్పంచ్ , మాజీ దిశ కమిటీ సభ్యులు ,ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గారపాటి సూర్య నారాయణ ( సూర్య ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో ఉయ్యూరులో అయ్యప్ప మాలదారులకు శుక్రవారం భిక్షను ఏర్పాటు చేశారు .ఈ భిక్షలో సుమారు 350మంది అయ్యప్ప మాలదారులకు బిక్ష స్వకరించారు.భిక్ష ఏర్పాటు చేసినందుకుగాను అయ్యప్ప మాలధారులు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారిరువురు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాలధారులు, గురు స్వాములు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- **పోలీసుల అదుపులో ఉన్నమావోయిస్టులను వెంటనే కోర్టులో హాజరు పరచాలి**

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 18 ,19 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హిడ్మా తో పాటు 13 మందిని పట్టుకొని కాల్చి చంపారని, విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాల్లో అనేకమందిని అరెస్టు చేశారని వారినందరిని కోర్టులో హాజరు పరచాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం, కొమరం సీతారాములు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎన్కౌంటర్లను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పౌరులను పాలకవర్గాలు ఆటవికంగా హత్యలు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు.మోదీ -అమిత్ షా ప్రభుత్వాలు 2026 మార్చి 31 నాటికి నక్సలైట్ లేని దేశంగా మారుస్తామని ప్రకటించడం హత్యలు చేయడం విచారకరమని అన్నారు.దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ



-షా ప్రభుత్వాలు దేశంలో పేదరికం, నిరుద్యోగం, అసమానతలు లేని దేశముగా ఎప్పుడూ మారుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా ,డివిజన్, మండల నాయకులు అరేం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, పెండ కట్ల పెంటన్న, ఇసం నాగేశ్వరరావు, చింత నరసన్న, పాయం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**

సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు తో పాటు అదనంగా రూ 500 బోనస్ ను పొందాలని సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండే సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ దాన్యం ఆరబోసుకున్న రైతులతో మాట్లాడుతూ ఈ సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , సుజాతనగర్ పరిధిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ 2389/- తో పాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ.500/- బోనస్ పొందాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని, ఏఈఓ దగ్గర టోకెన్ తీసుకొని ఈ కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకురావాలని, ఈ సుజాతనగర్ దాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని పది రోజుల నుంచి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# చెకుముకి టాలెంట్ టెస్టులో .. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా..

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రభుత్వ పాఠశాలల నుండి ఇ.బయ్యారం హై స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రైవేట్ పాఠశాలల నుండి ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని అందుకున్నారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మీడియంలలో వేరువేరుగా పరీక్ష నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ఇ.బయ్యారం విద్యార్థులు తెలుగు మీడియం నుండి ఎస్.కె ఆయేషా, ఎం శ్రావణి, ఎం స్ఫూర్తి ఇంగ్లీష్ మీడియం నుండి జి పల్లవి, కే దిలీప్ కుమార్, ఎస్ కే రియాజ్, ప్రైవేట్ పాఠశాల నుండి ఎక్సెలెంట్ భాష హై స్కూల్ బయ్యారంకు చెందిన విద్యార్థులు త్రిశాంత్,



హేమ శ్రీ, శ్రీలేఖ లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హై స్కూల్ కు, ప్రభుత్వ పాఠశాల ఇ.బయ్యారం విద్యార్థులకు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించవచ్చని ఈ టెస్టులు నిర్వహించిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను ప్రశంసించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పినపాక మండల కన్వీనర్ బి రాంబాబు పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## అయ్యప్ప దీక్ష పరులకు వ్యాపారవేత్త మహా అన్నదానం

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలోని అయ్యప్ప దీక్ష పరులకు ప్రముఖ వ్యాపార వేత్త నువ్వుల రసింహారావు, అనిత, దంపతులు కుమారుడు కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులకు బిక్ష మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో స్వాములు పానుగంటి వెంకటేశ్వర్లు, సదానందచారి, బిక్షం,నవీన్, సద్గుణచారి, జగన్, లింగయ్య, పవన్,రం జిత్, యుగంధర్, వెంకన్న, సాయి, రాజు, తదితర స్వాములు పాల్గొన్నారు.

### వాతావరణ అనుకూల వ్యవసాయపద్ధతులపై

## రైతులకు అవగాహన కల్పించాలి



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) స్థానిక వ్యవసాయ కళాశాల అశ్వరావుపేటను డిప్యూటీ కలెక్టర్ మురళి, వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతుల మీద అధ్యయనం కోసం విచ్చేసిన సోనల్, జాన్వి సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో వారు కళాశాలలోని పుట్టగొడు గుల పెంపకం, జీవ నియంత్రణ ఎరువుల పరిశోధనాలయమును సందర్శించారు. అదేవిధంగా కళాశాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ లో పెంచుతున్నటువంటి వివిధ అంతర పంటల గురించి తెలుసుకున్నారు. వాటి వల్ల రైతులకు జరిగే లాభాలు గురించి వివరించడం జరిగింది.ఈ కళాశాలను సంద ర్శించడం వలన కొత్త రకమైన పంటల సాగు విధానాలు, ఇంటి గ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం మోడల్ గురించి తెలుసుకోవడంతో పాటు, విద్యార్థులు పంటలను సొంతంగా సాగు చేయడం వారిని ఎంతగానో ఆకట్టుకున్నా యన్నారు.ఈ కళాశాలను సంద ర్శించడం ద్వారా వారికి ఎన్నో కొత్త విషయాలు తెలిసాయని అదేవిధంగా సాంకేతికంగా కూడా రైతులు ముందుకు వెళ్లాలని ఎంతో పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాలలో కొబ్బరి పంటల గురించి వారికి వివరించడం, ఈ ప్రాంతంలో సాగు చేసే ఆయిల్ పామ్ , కొబ్బరి, వివిధ వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు, వాటిలో సాగు చేస్తున్నటువంటి అంతర పంటల సంబంధించిన టువంటి సమాచారం తెలుసుకో వడం జరిగింది. ఈ వ్యవసాయ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పెట్టి దానిలో పరిశోధనలు చేసి ఇంకా కొత్త కొత్త విషయాలు కనిపెట్టాలని, తద్వారా రైతాంగా నికి, విద్యార్థి లోకానికి కళాశాల వల్ల ఎంతో మేలు జరుగుతుం దని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల తోటి మరియు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ తో వారు సంభాషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తహ సీల్దార్ రామకృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు రవికు మార్, స్థానిక వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆయిల్ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహణ

- జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిం చారు.ఈ టాలెంట్ టెస్ట్ లొ ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల్లో 8,9,10వ తర గతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం లో కాకర్ల ప్రథమ స్థానం,పాపకొల్లు ద్వితీయ స్థానం,తెలుగు మీడియంలో జూలూరుపాడు ప్రథమ స్థానం,పడమటి నర్సాపురం ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిలిచారు.ప్రయివేట్ స్కూల్ విభాగంలో శ్రీ వశిష్ట విద్యాలయం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు.మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన తెలుగు మీడియం





విద్యార్థులు షేక్ సల్మా కౌసర్,దారావత్ సుహాస్య,కాసర్ల చాణక్య జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైయ్యారు.ఈ టాలెంట్ టెస్ట్ కు ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలో తెలుగు,ఇంగ్లీష్ నుండి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైయ్యారు.ఎంపి కైన విద్యార్థులకు జూలూరుపాడు,పాపకొల్లు,కా కర్ల జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు టి లక్ష్మి నరసయ్య,ఎస్కే మీరా సాహెబ్,పి సంజీవరావు ప్రసంసా పత్రాన్ని అందించారు. మండల స్థాయి చెకు ముకి టాలెంట్ టెస్ట్



పోటీలకు సెక్రెటరీ లుగా సురపనేని శాంతకు మారి,బోడ కృష్ణ వ్యవహరిం చారు,ఈ కార్యక్ర మంలో నిమ్మగడ్డ ఉమా,నంద్రు గురుమూర్తి,పి రామనాథం,రామిశెట్టి శ్రీనివాసరావు, సర్దార్ పటేల్, అరుణకుమారి, ఉమామహేశ్వరి, శకుంతల, బి సునీత,గుండా నాగ రమేష్,ప్రతాప రెడ్డి,సిహెచ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంపై మతోన్మాద భూతం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కొత్తగూడెం సమీపంలోని ఇల్లెందు క్రాసోడ్డు జాత చేరుకోవడంతో పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అక్కడ్నుంచి ర్యాలీగా బయలుదేరి పాల్వంచకు చేరుకుంది. కిన్నెర సాని రోడ్లో భారీబహిరంగ సభ జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్ష తన జరిగిన సభలో కూనంనేని, చాడా మాట్లాడుతూ మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావర ణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయి స్టులను సైతం డెడ్లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమైన ఉన్న అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్ప టికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచి కమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ



విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైనవని, మనుష్యులను హతమార్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేరన్నారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లవు తోందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో మనగలమని, ఇదే స్ఫూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తా మన్నారు. డిసెంబర్ 26వ తేదిన ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తర లివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపో యిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్ర లోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని చెప్పారు. దీనిని పురస్కరించుకుని రాష్ట్రవ్యా ప్తంగా బస్సు జాతాలు నిర్వహించడం జరుగు తుందని, ఈ జాతా శనివారం భద్రాచలంలో ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీని వాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠా రెడ్డి, రాష్ట్ర నాయకులు రెహమాన్, లక్ష్మీ, నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రేస్ ఎల్లయ్య , సుధాకర్, నిమ్మల రాంబాబు, విశ్వేశ్వరరావు, పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతర గీతాలాపన

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) బకింగ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతం రచించి నవంబర్ 7, 2025 నాటికీ 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా పాల్వంచ పట్టణం లోని అనుబోస్ఇంజనీరింగ్ కాలేజీ లో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో వందేమాతరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ , బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు జీవికే మనోహర్ , కొత్తగూడెం అసెంబ్లీ కన్వర్ తిమ్మిరినరేంద్ర బాబు , మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షులు తాటికొండ కళ్యాణ్ , ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు బట్టి శివ , మరో పట్టణ అధ్యక్షులు నర్సు దాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి చామకూరి సాయి వంశి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కటికల రంజిత్ , జిల్లా నాయకులు సర్దార్ సురేష్, బీజేవైఎం జిల్లా నాయకులు అల్వాల



సందీప్, పట్టణ అధ్యక్షులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.దేశ ప్రజలంతా వందేమాతరం గేయాన్ని ఆలపించి, దేశ భక్తి ని చాటలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలపడం జరిగింది. ఈ సందర్బంగా అనుబోసు విద్యార్థులు సామూహిక వందేమాతరం గేయం పాడి దేశ భక్తి ని చాటారు.

# సమాచారం నిష్పక్షపాతంగా అందించండి..

- పూర్తిస్థాయిలో డిజిటల్ రూపంలో సర్వే
- జనగణన సర్వే దేశానికి ఆదర్శం కావాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**

జనగణన అధికారులకు ప్రజలు సమాచారాన్ని నిష్పక్షపాతంగా అందించాలని, జనగణన సర్వే దేశానికే ఆదర్శం కావాలని జిలా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు.శుక్రవారం పినపాక రైతు వేదికలో జనగణన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జనగణన ప్రక్రియలో సవాళ్లు, సమస్యలను గుర్తించడం కోసం ప్రీ టెస్ట్ జనగణ కార్యక్రమం డిజిటల్ రూపంలో నిర్వహించడం జరుగుతుందని జనగణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ అన్నారు. డేటా సేకరణ కోసం ఉపయోగించే మొబైల్ యాప్, ఇతర డిజిటల్ సాధనాలను పరీక్షించడం, ముందుగా సిద్ధం చేసుకున్న ప్రశ్నలు, పద్ధతులను మూల్యాంకనం చేయడం, లాజిస్టిక్స్, శిక్షణ ప్రభావం, ప్రింటింగ్ ప్రక్రియలు వంటి వాటిని అంచనా వేయడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఎటువంటి అనుమానాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం, నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం లో జరుగుతుందని తెలిపారు. ప్రీ–టెస్ట్ జనగణన అనేది 2027లో జరగనున్న జాతీయ జనగణనకు ముందు నిర్వహించే ఒక పరీక్ష అని, ఇది నవంబర్ 10 నుండి 30 జరుగుతోందన్నారు. పినపాకలో ఏడు రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. 44 మంది టీచర్లకు ఎన్యుమరేటర్లగా, ఏడుగురికి సూపర్‌వైజర్లుగా బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ సర్వేలో కుటుంబాల వివరాలతో పాటు, ఆహార అలవాట్ల వంటి ప్రశ్నలు ఉంటాయన్నారు.డిజిటల్ పరిజ్ఞానంతో మొదటిసారిగా, డేటాను సేకరించడానికి ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తారని తెలిపారు. మొబైల్ యాప్ లో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఒక్కో ఎన్యూరేటర్ కు సుమారు 150 నుంచి 200 ఇండ్లను కేటాయించామన్నారు. వారి సెల్ఫోన్లలో డిజిటల్ లేఅవుట్, హౌస్ లిస్టింగ్ అనే రెండు యాప్‌లను ఇన్స్టాల్ చేశామని ప్రస్తుతం ఆయా ఇండ్లలోని కుటుంబాల వివరాలన్నీ ఈ యాప్లోనే నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, తహశీల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

- జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్య క్షులు కె. వీరభద్రం



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించు కోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కె. వీరభద్రం అన్నారు. మండల స్థాయి చెకుముకి పరీక్ష మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాల పట్ల, శాస్త్రీయి దృక్పథం పట్ల అవగా హన కల్పించాలని విద్యార్థులను కోరారు. నకిరిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు శేషాచార్యులు మాట్లాతుతూ జనవిజ్ఞా న వేదిక శాస్త్రీయ భావను ప్రచారం చెయ్యిడం లో నిర్విరామంగా కృషి చెస్తుందని ఆయన అన్నారు.చెకుముఖి పరీక్ష మండలస్థాయిలో, ప్రభుత్వ పాఠశాలల విభాగం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బూర్గంపాడు ప్రథ మ స్థానం, పినపాక పట్టినగర్ పాఠశాలకు ద్వితీయస్థానం, ఆశ్రమ పాఠశాల విభాగంలో –మైనార్టీ స్కూల్ బూర్గంపాడు ప్రథమ స్థానం, తెలంగాణ ట్రైబుల్ వెల్ఫేర్ విద్యారులకు ద్వితీయ స్థానం, ప్రవేట్ సూళ్ళ విభాగంలో, ప్రగతి విద్యానికేతన్ సారపాక కు ప్రథమస్థానం, న్యూ సెంచరీ స్కూల్ బూర్గంపాడుకు ద్వితీయస్థానం, తెలుగు మీడియం విభాగంలో నకిరిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్యలకు ప్రథమ స్థానం, ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల (బూర్గం పాడు) ద్వితీయ స్థానం లభించింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కె. యస్. రవీలాదేవి విద్యార్థు లకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక మండల సభ్యులు కామేశ్వరావు, బయ్య రాము ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఐటి - జేఈఈ , ఎన్ఈఈటి అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ



- భద్రాచలం సబ్ కలెక్టర్ చొరవతో గ్రూప్ మెయిన్స్ పుస్తకాలు అందజేసిన శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ...

**భద్రాచలం ఆర్సీ సూర్య (మేజర్ న్యూస్ ):**

గురువారం రాత్రి ఐఏఎస్ శిక్షణలో భాగంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన సౌరబ్ శర్మ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గ్రూప్స్ మెయిన్స్ సంబంధించిన కోచింగ్ పుస్తకాలను అందించారు. ఇటీవల భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సబ్–కలెక్టర్ మ్రిణాళి శ్రేష్ఠను జూనియర్ కళాశాల విద్యార్థులు ఐఐటి,జేఈఈ,ఎన్ఈఈటి, సి ఎల్ ఏ టి, హోటల్ మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలతో సహా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి రిఫరెన్స్ పుస్తకాల కోసం అభ్యర్థించారని,ఈ అభ్యర్థనపై వెంటనే చర్య తీసుకుని, పుస్తకాలను ఏర్పాటు చేసి భద్రాచలం సబ్–కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులకు రిఫరెన్స్ పుస్తకాలను నా చేతుల మీదుగా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సౌరబ్ శర్మ విద్యార్థులతో మాట్లాడి ఐఐటి, జేఈఈ ఇతర పరీక్షలకు సన్నాహక వ్యూహాలపై మార్గదర్శకత్వం అందించారు, క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులను అవలంబించమని, అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని, భద్రాచలం సబ్–డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యార్థులు వారి విద్యా, కెరీర్ లక్ష్యాలలో రాణించడానికి అవసరమైన మద్దతును సబ్ కలెక్టర్ చొరవ చూపుతున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పీడిత ప్రజలకు ఎర్రజెండా అండ

- కొత్త గనులు స్థాపించి ఇల్లందుకు పునర్ వైభవం తేవాలి
- భారత గడ్డపై సిపిఐ కివందేళ్లు
- సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కె.సాంబశివరావు



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**

నూరేండ్ల సిపిఐ పార్టీ ప్రస్థానంలో పీడిత తాడిత ప్రజలకు ఎంతగానో ఎర్రజెండా అండగా నిలిచిందని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి చాలా వెంకటరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కుణంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ పార్టీ బస్సు ప్రచార జాత ఇల్లందు కు చేరిన సందర్భంగా స్థానిక పాత బస్టాండ్లో జరిగిన బహిరంగసభలో వారు మాట్లాడారు. తెలంగాణ వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలకు విముక్తి కల్పించి పేద ప్రజలకు లక్షల ఎకరాలను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమై ఉంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకుల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి మునబోతుల కొమరయ్య అని, ఆయన పోరాట ఫలితంగా కార్మికులకు అనేక హక్కులు నేడు వచ్చాయని అన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26 న 5 లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేణి శంకర్ లు మాట్లాడుతూ వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అధికారం లేకుంటే రోజుకు జెండా పూటకో పార్టీ మార్చే నాయకులును మనం చూస్తున్నాం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ జెండా భుజాన వేసుకొని మళ్లీ మనకు నీతులు చెప్పడానికి ముందుకు వస్తారనీ అన్నారు. ఒకప్పుడు పదివేల మంది కార్మికులతో కళకళలాడిన ఇల్లందు నేడు బొగ్గు భావులు మూతపడి వెల వెలబోతున్నదని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధి చెందాలంటే చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజావాణిని ద్వారా అసెంబ్లీలో ఇల్లందు పరిస్థితిని వివరించి అభివృద్ధి కోసం కృషి చేయాలని గుర్తు చేశారు. అదేవిధంగా 21 ఫీట్ ఏరియా సింగరేణి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి, కొమరారం, బోడు, సుదిమల్ల మండలాలుగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి నీటి వనరులు తీసుకువచ్చి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని వారు అన్నారు ఈ ప్రచార జాతలో, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,బంధం నాగయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు బాస శ్రీనివాసరావు,బొప్పి శెట్టి సత్యనారాయణ,బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉమ్మగాని హరీష్,మాజీ కౌన్సిలర్ రవీందర్,బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి రాజారాం,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సపొందుతూ మహిళ మృతి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం పొంబాపురం గ్రామానికి చెందిన మెస్సు సమ్మయ్య తన భార్య పిల్లలతో గత కొంత కాలంగా గుండాలలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా గురువారం తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంట్లో నుంచి బయటకు వెళ్తుండగా చెట్టుపల్లి పంచాయతీ గొరకల మదుగు గ్రామానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై అతివేగంతో వస్తూ వారిని ఢీ కొట్టాడు. దీంతో సమ్మయ్య భార్య యశోద (26) తలకు తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే 108 ద్వారా గుండాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ములుగు ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు.



## రాష్ట్రస్థాయికి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )**
ఐటీడీఏ రాష్ట్రస్థాయి పోటీలకు మర్కోడు ఆశ్రమ పాఠశాల9 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లా సాన్ని పెంపొంది స్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, లక్ష్మయ్య, పిఈటి వీరబాబు, సంధ్య,వార్డెన్ రవీందర్, డి దబ్బు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టాటా ఎసీ వ్యాను

- ఇరువురికి తీవ్ర గాయాలు



**దమ్మపేట ,సూర్య(మేజర్ న్యూస్)**
ఆర్టీసీ బస్సును టాటా ఏస్ వ్యాను వేగంగా ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ముష్టిబండ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది .ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వడ్లగూడెం వైపు నుండి మందలపల్లి వైపు వస్తున్న టాటా ఏస్ వ్యాను ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అతివేగంగా ,అజాగ్రత్తగా నడుపుతూ ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టి ప్రక్కనే ఉన్న కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి టాటా ఏస్ వ్యాన్ పల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది . ఈ ప్రమాదంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి మండలం , నామవరం కు చెందిన టాటా ఏస్ డ్రైవర్ భూక్యా అజయ్ , వ్యాన్ ఓనర్ ఉమ్మడి రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి .బస్సులో వున్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు .క్షత గాత్రులను 108 వాహనం ద్వారా దమ్మపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు .రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై సుమారు అర్ధగంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది . సంఘటనా స్థలానికి చేరుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి రోడ్డుపై అడ్డంగా పడిన విద్యుత్ తీగలను పోలీస్ సిబ్బంది ,స్థానికుల సహాయంతో తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా నియంత్రించారు .కాగా ఈ ప్రమాదంలో ఆరు కరెంట్ స్తంభాలు విరిగిపోయాయి అని వాటి విలువ సుమారు రూ :30,వేలు ఉంటుందని ,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కర్రి వెంకటేశ్వర్లు తెలిపారు .ట్రాన్స్కో ఏ ఈ సాయికిరణ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటంతో ఏ ఈ ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళలు) ఏ ఎన్ ఎం ట్రైనింగ్ కోర్స్ కు దరఖాస్తులు ఆహ్వానం

- గిరిజన మహిళలు దరఖాస్తులు చేసుకోండి..
- మీడియాకు వెల్లడించిన ఐటీడీఏ పీవో బి రాహుల్..

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )**
తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం ప్రభుత్వ గిరిజన ఎం,పి, హెచ్ డబ్ల్యు ఎఫ్ ట్రైనింగ్ స్కూల్ లో 2025-2027 (02 సంవత్సరములు) మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) ఏ ఎన్ ఎం ట్రైనింగ్ కోర్స్ కొరకు మొదటి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తం దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తులు చేసే మహిళల వయసు 17 సంవత్సరముల నుండి ఆపైన సంవత్సరము వయసు గల అవివాహిత, వితంతు, విడాకులు పొందిన గిరిజన మహిళ అభ్యర్థులై ఉండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన గిరిజన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.. అడ్మిషన్, అప్లికేషన్ కొరకు హెచ్ టి టి:// సి హెచ్ .ఎఫ్ డబ్ల్యు. తెలంగాణ. జి ఓ వి. ఇన్ వెబ్ సైట్ లో ఈ నెల 20 నుండి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొనుటకు రూ.200/- కమిషనర్ ఆఫ్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, హైదరాబాద్ పేరుమీద (డిడి) డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు తో పాటు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, కులం, రెసిడెన్షియల్, స్టడీ నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు, ఆదాయం, అన్ మ్యారీడ్, డిమాండ్ డ్రాఫ్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్లు జతచేసి, ప్రిన్సిపాల్ గిరిజన ఎం పి హెచ్ డబ్ల్యు (మహిళ) ఏ ఎన్ ఎం ట్రైనింగ్ స్కూల్



భద్రాచలం కార్యాలయం నందు ఈనెల 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని, ఇతర వివరముల కొరకు 9490370905, 9963315323 డా. చైతన్య డిప్యూటీ డి ఎం, & హెచ్ ఓ ఫోన్ నెంబర్..9533966537 సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

# సొసైటీ కార్యాలయంలో ప్రారంభమైన వడ్ల కొనుగోలు కేంద్రం

- ప్రారంభించిన సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జూలూరుపాడు సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొమ్మినేని పాండురంగారావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ మండల పరిధిలోని పాపకొల్లు, కాకర్ల, పడమటి నర్సాపురం క్లస్టర్లలో రైతులు పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం వరి క్వింటా ధాన్యానికి మద్దతు ధర రూ.2389 తొ పాటు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వనుందని పేర్కొన్నారు.సాధారణ వడ్లను క్వింటా రూ.2369 కు కొనుగోలు చేయనుందన్నారు.మండల రైతులు పండించిన వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సొసైటీ చైర్మన్ కొమ్మినేన్ని పాండురంగా



రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి లంకా నరసింహారావు, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ మానస, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వరుణ్, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,ఏఈఓ గౌస్, గోపికృష్ణ, జెవల్లి ప్రసాద్, విజయభాను, డీసీసీబీ సూపర్వైజర్ చెన్ను నరేష్, సొసైటీ డైరెక్టర్ లు లకావత్ హేమ్లా, సిరంశెట్టి రామారావు, సొసైటీ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ మహిళ కాంగ్రెస్

# నాయకురాలు వాలి మృతి

- నివాళులర్పించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**



కొత్తగూడెం ఏరియాలోని రామవరం సిఆర్పి క్యాంప్ లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు వాలి మరణించారు. శుక్రవారం విషయం తెలియడంతో ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టియుసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు సిఆర్పి క్యాంప్ లో గల వారి ఇంటికి వెళ్లి ఘన నివాళులర్పించారు. ఆమె చేసిన సేవల గురించి రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే నాయకురాలిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ మంచి నాయకురాలిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ ఏ చిన్న పనైనా పూర్తయ్యే దాకా వదిలిపెట్టేది కాదు, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. అలాగే పెనగడప వాస్తవ్యులు కాంగ్రెస్ నాయకుడు గోరే బాబు, దిల్దార్ ఖాన్ ల అమ్మ చనిపోయిన వార్త తెలుసుకొని పెనగడపలోని వారి ఇంటికి వెళ్లి వారి అమ్మకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# 30న నియోజకవర్గ స్థాయి సమావేశం

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాలులో ఈ నెల 30 వతేదీన త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అవుతున్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపే ప్రధాన ఎజెండాగా పినపాక నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనదని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు,పి ఏ సి ఎస్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి , యువజన నాయకులు, ఎస్సీ,ఎస్ టి, బీసీ మరియు మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సింగరేణి హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీల నిర్వహణ

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో విజేతలు అయినటువంటి 8,9 వ తరగతి విద్యార్థులు ఒక గ్రూపుగా మండల స్థాయిలో పాల్గొనడం జరిగింది. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన పాఠశాల గ్రూపు జిల్లా స్థాయిలో పాల్గొన్నారు.మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఇంగ్లీష్ మీడియం విభాగం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్ నగర్ విద్యార్థులు టి వైష్ణవి 8 వ తరగతి,బి ఈశ్వర్ 9 వ తరగతి,జీ నిషిత 10 వ తరగతి, అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకులాల విభాగం తెలంగాణ మైనారిటీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఏం ఉదయ్ కిరణ్ 8వ తరగతి, ఎండి అష్రఫ్ పాష 9వ తరగతి, బి జగదీష్ పదవ తరగతి, తెలుగు మీడియం విభాగం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్ నగర్ విద్యార్థులు సిహెచ్ రేవంత్ 8 వ తరగతి, ఎస్ సరస్వతి 9వ తరగతి, టీ భావన 10 వతరగతి. ఈ కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలిచినటువంటి విద్యార్థులు ఒక గ్రూపుగా జిల్లా స్థాయిలో ఈనెల 28వ తేదీన జరిగే పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో విజేతలైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు మొదటి, రెండవ స్థానం పొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులను మరియు సర్టిఫికెట్లను మండల ఇంచార్జ్ ఎంఈఓ ఉమా శంకర్ సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు ,సీనియర్ టీచర్లు బి రవీందర్, ఎం విష్ణుప్రియ, బి అనంతలక్ష్మి , పి ఉమా రాణి , కే మాధవి, బి నామ ,పి అనిల్ కుమార్, జి శంకర్,జి సుధాకర్,మండల సమన్వయకర్తలు ఏ రాజా గౌడ్ , ఏ లావణ్య , వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం



**ఇల్లందు ఆర్ సి ,సూర్య(మేజర్ న్యూస్)**

ఇల్లందు పట్టణంలోని 17, 18 వార్డుల పరిధిలో ఆర్యవైశ్య మహాసభ, అగ్నిమాపక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూ చౌక్ (కూరగాయల మార్కెట్) సమీపంలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు డి.ఎస్.పి చంద్ర భాను హాజరై వ్యాపారులు, స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాల సందర్భంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, జాగ్రత్తలపై బేసిక్ శిక్షణ అందించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఎప్పుడు, ఎక్కడ, ఎలా సంభవిస్తాయో ఊహించడం కష్టమని, కానీ ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత చర్యలతో ప్రాణ నష్టం,ఆస్తి నష్టాన్ని తప్పించుకోవచ్చని సూచించారు. ప్రతి వ్యాపార స్థావరంలో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని, అవి పని చేస్తున్నాయో లేదో సమయానుకూలంగా తనిఖీ చేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన సందర్భంలో వెంటనే అంబులెన్స్, ఫైర్, పోలీస్ శాఖలకు సమాచారం చేరవేయడం అత్యంత కీలకమని చెప్పారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యక్ష డెమో నిర్వహించి అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక నియంత్రణ పద్ధతులపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ రకాల అగ్నిప్రమాదాలకు ఏ పరికరాలు ఉపయోగించాలి, వాటి వినియోగం ఎలా ఉండాలి, ప్రమాదాన్ని ఎలా నియంత్రించాలి అనే అంశాలపై ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్లు ఎస్ఎఫ్ఓ జి. రామారావు, టి. నాగరాజు, బి. అఖిల్, ఎం. శివకుమార్, మల్సూర్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, తాటిపల్లి సుబ్బారావు, పల్లెర్ల చంద్రశేఖర్, నారాయణదాసు లాహుటి, చందా భద్రం, మనోహర్ తివారి, తాటిపల్లి లక్ష్మణరావు, సైఫా శ్రీనివాస్, సైఫా రాజు, గందే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి హైస్కూలులో కంటి పరీక్షలు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల పీ.వీ కాలనీలో శుక్రవారం హార్ట్ ఫుల్ నెస్ మణుగూరు మండల కోఆర్డినేటర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి కంటి పరీక్ష చేయించుకుని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులకు కంటి పరీక్ష నిర్వహించడం జరిగింది, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు కూడా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం. వేణు, మస్తానయ్య, వెంకన్న, సురేష్ ఉపాధ్యాయునిలు సుశీల, ఉపేంద్ర,పాల్గొన్నారు.

# నిరంతర ఉద్యమాలకు సిద్ధం కావాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండాలన్నీ ఏకమై నిరంతర ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఐ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రచార జాతా శుక్రవారం టేకులపల్లి చేరుకుంది. దీంతో టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె షాబీర్ భాష, సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామచందర్, కే శంకర్, టి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేస్ ఎల్లయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాగబోయిన రమేష్ , మండల జాయింట్ సెక్రెటరీ అయితే శ్రీరాములు, భాస్కర్, మధు, సతీష్ , నాగేంద్రబాబు, సోనీ, కృష్ణవేణి, దేవి , జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ ఆధ్వర్యంలో గ్రామసభ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని కోయగూడెం గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026– 27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోవు పనుల ఎంపిక ఇండ్లు నిర్మాణం మొదలుపెట్టని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే రెండు రోజుల్లో మొదలు కావాలని, ఉపాధి హామీ కార్డుకు ఆధార్ కార్డు సంధానం ఈ కేవైసీ చేయని వారు వెంటనే పూర్తి చేసుకోవాలని, గ్రామంలో ఉన్న మహిళలు ఇప్పటివరకు గ్రూపులో లేనట్లయితే వెంటనే గ్రూపులో జాయిన్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గణేష్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వసంతరావు, టీఏ భీముడు, ఎఫ్ ఎ లఖన్, గ్రామ పెద్దలు కోరం సురేందర్, మహిళా సంఘ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**



సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040–23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

# బిజెపి చేస్తున్న దురాగతాలను తిప్పికొడదాం:ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

- మోదీ,అమిషా నిరంకుశ పాలనతో దేశాన్ని దోచుకుంటున్నారు.
- జూలూరుపాడుకు చేరుకున్న సిపిఐ వందేళ్ల సంబరాల బస్సు జాతా
- జాతా కు ఘన స్వాగతం పలికిన మండల సిపిఐ నేతలు,కార్యకర్తలు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న దురాగతాలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న నిర్వహించనున్న సంబరాలను తెలుపుతూ చేపట్టిన బస్సు జాతా శుక్రవారం జూలూరుపాడుకు చేరుకుంది.జాతా కు మండల సిపిఐ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.జూలూరుపాడు కూడలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహలు మాట్లాడుతూ డిసెంబర్ 26 న ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గద్వాల నుండి సీపీఐ బస్సు జాతా ప్రాంభమైందన్నారు.ఇటీవల దేశంలో పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించలేక చతికిల పడిందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని తెలిపారు.దేశంలో మావోయిస్టులు తుపాకీ ద్వారా రాజ్యాధికారం అన్న పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు..దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని కోరారు.దేశంలో నిరుద్యోగం,నిత్యావసర వస్తువులకు ధరలు పెరిగి పోతున్నాయని,రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందన్నారు.ప్రపంచం వ్యాప్తంగా ప్రజలు కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తున్నారని తెలిపారు.దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి యువజన మహిళా కార్మిక కర్షక మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వం మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపి ఎన్ కౌంటర్ లని తప్పుడు ప్రకటనలు ఇస్తుందని,బూటకపు ఎన్ కౌంటర్ లు చేస్తున్న బిజెపి కి వ్యతిరేకంగా ప్రజా స్వామిక వాదులు గళమెత్తాలన్నారు.అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.100 వసంతాల సీపీఐ అశేష త్యాగాలు చేసిందని,అధికార కాంక్ష ఉద్దేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్నీ ప్రజలు గమనించాలని, నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమించే సీపీఐని ఆదరించాలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్,సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్ర బాబు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేందర్,సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,యల్లంకి మధు,షేక్ నాగుల మీరా,పొన్నెకంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య,కొండా వీరయ్య,గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, వల్లమల్ల సామేలు, పసుపులేటి పవన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్ కి పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి : అఖిలపక్ష పార్టీల డిమాండ్

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మావోయిస్టు నాయకులను సానుభూతి పరులను, ప్రజలను పెద్ద ఎత్తున బూటకపు ఎకౌంటర్లో హత్య చేస్తున్నారని, ఈ హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్యా,సి పి ఐ నాయకులు ఐతా శ్రీరాములు,మాస్ లైన్ డివిజన్ నాయకులు జర్పులా సుందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ మాట్లడుతూ దేశంలో కొనసాగుతున్న ఆకలి చావులను పేదరికాన్ని నిర్మూలించడం ద్వారా దేశంలో ప్రశ్నించే అవకాశం లేకుండా చేయవచ్చు అని,అలా కాకుండా దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి, పేదరికం, దారిద్రం, ఆకలి చావులను నివారించకుండా ప్రశ్నించే వారిని ఎదురు కాల్పుల పేరుతో పట్టుకొని కాల్చి చంపుతున్నారని, ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని, మావోయిస్టు నాయకుల



నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పోలీస్ బలగాలను మోహరించి మావోయిస్టులపై యుద్ధం చేస్తూ అంతం చేస్తున్నాయని, లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను కూడా పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని అన్నారు అదేవిధంగా పోలీసు అదుపులో మావోయిస్టు ముఖ్య నాయకులు పోలీసుల అదుపులో ఉన్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని నిజంగా పోలీసుల అదుపులో మావోయిస్టులు ఉంటే వారి ప్రాణానికి హాని తలపెట్టకుండా కోర్టుల్లో అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, భూక్య నర్సింగ్, మాజీ సర్పంచ్ భూక్య కిర్య, బానోతు వెంకట్రావు, గుగులోతు రామచందర్, బోడ మంచ, ఆంగోత్ బాలు, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, నాయకులు భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 27న కొత్తగూడెంలో టియుసిఐ జిల్లా క్లాసులు

- టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.యాకూబ్ షావలి




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**
ఈ నెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.యాకూబ్ షావలి కార్మికులను కోరారు. శుక్రవారం కొత్తగూడెంలోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టియుసిఐ కొత్తగూడెం ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి, కార్మికుల పాత్ర రెండు విడదీయలేనివని, కార్మికులు లేకుండా ఈ ప్రపంచం ఒక్క క్షణం కూడా మనుగడ సాధించలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి, కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. దానిలో భాగంగానే జీవో నెం.282 ను తీసుకువచ్చి కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గంపైనే ఉందన్నారు. కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి, పాలక వర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మిక వర్గానికి అవగాహన కల్పించడం కోసం టియుసిఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై.గోపాలరావు, జిల్లా సహాయ కార్యదర్శి పి.సతీష్, టియుసిఐ ఏరియా నాయకులు ఎం.రాజశేఖర్, చంద్రశేఖర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ మార్గదర్శకంలో

# విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పన

- **ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన**

**కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌ను శాస్త్రీయ ఆధారాలతో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ దిశలో, ఇండియా హౌస్ ప్రతినిధి బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించింది. జాహ్నవి, సోనల్ ఘోడ్గే, మురళి (డిప్యూటీ కలెక్టర్) లతో కూడిన ఈ బృందం సహజ వనరులు, పర్యావరణ వ్యవస్థ, అడవి సంరక్షణ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యం వంటి అంశాలను పరిశీలిస్తూ పలు ప్రాంతాలలో ప్రత్యక్ష సమాచారం సేకరించింది. పర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలను సందర్శించిన బృందం, గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్వనీకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలు, పునరావాసం చేసిన గనుల ప్రాంతాల్లో అమలు చేస్తున్న జీవవైవిధ్యం సంరక్షణ కార్యక్రమాలపై అధికారులు ఇచ్చిన వివరాలను సమగ్రంగా పరిశీలించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలలో సింగరేణి సంస్థ చేపడుతున్న నాణ్యతా ప్రమాణాలను కూడా బృందం అధ్యయనం చేసింది.అనంతరం కిన్నెరసాని అభయారణ్యం, కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించిన బృందం, అభయారణ్యంలో అరుదైన వృక్షజాతులు, జంతువులు, అడవి సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ అధికారులు వివరించారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు మరియు డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అడవుల ప్రస్తుత స్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలు మరియు నేల ధూపాన్ని నిరోధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.మాదారం గ్రామంలోని నాయకపోడు మాస్క్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, మాస్క్ తయారీలో వినియోగించే చెక్క మూలాలు, వాటి వల్ల అడవులపై పడే ప్రభావం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల అమలు వంటి అంశాలను బృందం సమీక్షించింది. అనంతరం దమ్మపేటలోని ఆయిల్ పామ్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి విధానాలు, పరిశ్రమ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారులు అందించిన వివరాలను అధ్యయనం చేశారు.రోజంతా సాగిన ఈ విస్తృత క్షేత్ర అధ్యయనంలో బృందం జిల్లాలోని సహజ వనరులు, అటవి వ్యవస్థ, పరిశ్రమల పర్యావరణ



ప్రభావం, గ్రామీణ జీవన విధానాలు వంటి పలు కీలక రంగాలపై వివరాలను సేకరించింది. ఈ సమాచారం మొత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో రూపుదిద్దుకుంటున్న జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్ తయారీలో ప్రధాన ఆధారాలుగా ఉపయోగించబడనున్నాయని అధికారులు తెలిపారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పర్యావరణ పరిరక్షణ భేష్

- **అటవీ మంత్రిత్వ శాఖ అడ్వైసర్ తరుణ్ కుమార్**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

ప్రభుత్వ పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ విభాగ అడ్వైజర్ , సైంటిస్టు తరుణ్ కుమార్ శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జిఎం కార్పొరేట్ (ఎన్విరాన్మెంట్) బి. సైదులు, సంబందిత అధికారులతో కలిసి ఎంఎన్ జిఓసి, కొండాపురం భూ గర్భ గనిని పరిశీలించారు. పర్యటనలో భాగంగా ఎంఎన్ జిఓ సి వ్యూ పాయింట్ నుండి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.గనులలోని పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అలాగే ఎంఎన్ జిఓసి గని ప్రాంతమంతా పర్యటించి పర్యావరణ పరిరక్షణ నిబంధనలను అమలు పరుస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గని యొక్క ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్ ను మరియు మొక్కలు పెంచిన పద్ధతిని పరిశీలించి అభినందించారు. అలాగే




సెట్లింగ్ పాండ్స్, రాక్ టో వాల్స్, క్రషర్స్, బెల్ట్ కన్వేయర్స్, ఈటిపి, ఎసిపి విభాగాలను పరిశీలించారు. అనంతరం కేపియూజి గనిని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్జఓసి ఈ. శ్రీనివాస్ , ప్రాజెక్ట్ అధికారి కొండాపురం వేణు మాధవ్, డిజిఎం (సివిల్) జి. శివ ప్రసాద్, మణుగూరు ఓసి మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, కేపియూజి మేనేజర్ పి. నరసింహా రావు , కార్పొరేట్ పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ , ఏరియా పర్యావరణ



అధికారి జే శ్రీనివాస రావు , సేఫ్టీ అధికారి ఎంఎన్ జిఓసి ఆర్. భాస్కర రావు , సేఫ్టీ అధికారి కేపియూజి మధు బాబు, ఫారెస్ట్ అధికారిబి కల్యాణ్ ఇతర అధికారులు, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 22 నవంబర్ 2025

# కమ్యూనిస్టులతోనే హక్కుల సాధన

**-మతం పేరుతో ప్రజల మధ్య విభజన**
**-జిల్లాకు చేరిన సిపిఐ ప్రచార జాతా**
**-సరిహద్దుల్లో ఘన స్వాగతం,-పలు చోట్ల సభలు**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

కమ్యూనిస్టులతోనే అనేక హక్కులు సాధించబడ్డాయని భూ పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ సహా అనేక చారిత్రాత్మక ఘట్టాలకు కమ్యూనిస్టుల పోరాటమే కారణమని శాసన మండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. వందేళ్ల -సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్ర్య అనంతరం తెలంగాణ రాచరికానికి వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో బయలుదేరిన సిపిఐ శతాబ్ది ఉత్సవ ర్యాలీ శుక్రవారం ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. =జిల్లా సరిహద్దు పైనంపల్లి వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ -సభ్యులు శింగు నర్సింహారావు, కర్నాటి భానుప్రసాద్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, కూచిపూడి రవి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. జాతాకు నేతృత్వం వహిస్తున్న నెల్లికంటి సత్యం. బాలనర్సింహా, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, -వి.వెంకటాయపాలెం, కొణిజర్ల, వైరా, ఏన్కూరు ద్వారా పయనించి జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. నేలకొండపల్లిలో -ఖమ్మం తొలి శాసన సభ్యుడు కర్నాటి కృష్ణయ్య స్మారక స్తూపానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ పార్టీ పతాకాన్ని -ఎం. బాలనర్సింహా ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా జరిగిన పలు సభలలో బాగం హేమంతరావు నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి -వర్గ సభ్యులు ఎం. బాలమల్లేష్ తదితరులు ప్రసంగించారు. సిపిఐ నేతలు మాట్లాడుతూ జాగీర్దార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా



పోరాడి సమాజ చైతన్యానికి కృషి చేసిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. అనేక మంది యోధుల అనన్య త్యాగాలతో ఈ జెండా ఎరుపెక్కిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఈ సందర్భంగా సిపిఐ -నేతలు తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో జరిగే -ఈసభ భవిష్యత్తు కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవనుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలు, పెరుగుతున్న మతోన్మాదం, -ఆర్థిక అంతరాలు, రాజ్యహి ంస వీటన్నింటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజల మధ్య విభజ నరేఖ తీసుకు వచ్చి లబ్ది పొందే ప్రయత్నం చేస్తుంద ́న్నారు. ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం



మరింత పెరుగుతు ందని ఆయన తెలిపారు. వందేళ్ల చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ-దోహదపడు తుంద న్నారు. ముదిగొ ండలో అంబేద్కర్ విగ్రహానికి, ముదిగొండ భూ పోరాట అమరుల స్తూపానికి, ఖమ్మం పాత బస్టాండ్ -సమీపంలోని సిపిఐ అగ్రనేత నల్లమల గిరిప్రసాద్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారి పొడవునా సిపిఐ పతాకాలను ఆవిష్కరిస్తూ జాతా ముందుకు సాగింది. ఈ జాతాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లైమెంట్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పలువురు జిల్లా కౌన్సిల్ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, ఎం. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం

**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి**

**-బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సిద్ధంగా ఉం డాలని భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానుల మధ్య ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం పటిష్టం గా ఉండేటట్లు మండల పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.నాయకులు గ్రామాల్లో స్థానికంగా ఉండి ప్రజా సమస్యల పై పోరాడి సమస్య పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు.గ్రామ పంచాయతీ లకు నిధులు కేంద్రం నుంచి వచ్చేవేనని అన్నారు.ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరిం చాలని కోరారు., సమావేశం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సయ్యద్ మోహినూద్దీన్,పిట్టల సూరిబాబు,తంగెళ్ల సతీష్, కందరబోయిన గోపి, ఎలిగేటి నర్సింహారావు, దేశబోయిన వేణుబాబు,ఉదయ్ పాల్గొన్నారు.

# అధ్వానంగా పల్లె దారులు.. అసలక్కడ రోడ్డుందా..

## అడుగేస్తే మడుగే అనేంతలా పరిస్థితి ఉంది



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలోని ఎస్సీల భూములకు వ్యవసాయ పనుల కోసం రైతులు వ్యవసాయ కూలీలు పొలాలకు వెళ్లాలంటే శ్రమించాల్సిందే. సరైన మార్గం లేకపోవడంతో దారి అధ్వానంగా ఉండటమే దీనికి కారణం. ఇక వర్షాకాలంలో పరిస్థితి మరి దారుణం అడుగు తీసి అడుగు వేయని పరిస్థితి ఎడ్ల బండ్లు సైతం వెళ్లే పరిస్థితి లేదు , అలాంటప్పుడు కాలినడకన ఎరువులు పురుగు మందులు పిచికారి డబ్బాలు వ్యవసాయ పరికరాలు మోసుకెళ్ళవలసి వస్తుంది. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు తమ సమస్యను పరిగణలోకి తీసుకొని రోడ్డు మరమ్మతు చేయించవలసిందిగా వేడుకుంటున్నారు రహదారులు అభివృద్ధికి పట్టుగొమ్మలు అంటారు.! అలాంటి రోడ్లు గ్రామాలలో పూర్తిగా పాడైపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టులాంటి దారులు అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా.. అడుగేస్తే మడుగే అనేంతలా పరిస్థితి ఉంది. అసలక్కడ రోడ్డు ఉందా అనిపించేలా దారులు మారిపోయాయి రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై పాలకులు ఇచ్చిన హామీలన్నీ గాలిలో కలిశాయి. రోడ్డు కష్టాలు కొనసాగక తప్పవని ప్రజలు నైరాశ్యంలో మునిగిపోయారు ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగానూ పల్లె జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్న పల్లె 'దారుల'పై పరిశీలనాత్మక కథనం.

# స్థానిక ఖమ్మం 1 టౌన్ నందు ఉన్న సమస్యలపై మునిసిపల్ కమీషనర్‌ను కలిసిన 1టౌన్ బీజేపీ నాయకులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరం లోని 1వ పట్టణం నందు ఉన్న ప్రధాన సమస్యలపైన భారతీయ జనతాపార్టీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ శ్రీ అభిషేక్ ఆగస్త్య ఐఏఎస్ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది . అనునిత్యం రద్దీ వాతావరణం వలన నగర విస్తరణలో భాగంగా ముఖ్యమైన ప్రదేశ%శీ% అయిన ముస్తఫానగర్ గుర్రాల బొమ్మ సెంటర్ నందు రోడ్డు మార్గసూచికలు , (సైన్ బోర్డు) లు స్పీడ్ బ్రేకర్ లు , లైటింగ్ లేకపోవటం వలన భారివాహనాల తిరుగు క్రమంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నవి . అంతేకాక స్థానిక 23.%ు% 24 డివిజన్ లకు అనుసంధానం గా ఉన్న ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల వద్ద కూడా స్పీడ్ బ్రేకీ లు లేకపోవుట కూడా పిల్లలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు . అలాగే 41వ డివిజన్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద రద్దీ ని దృష్టిలో ఉంచుకుని ఆలయం వద్ద కూడా కూడా స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలని కోరారు . అంతేకాకుండా అల్లీపూర్ రోడ్డు నందు రోడ్డు వ్యవస్థ కూడా దయానియం గా ఉన్న పరిస్థితి ని వారికి తెలుపటం జరిగింది . నగర%శీ% లోని 18,19,25,26 37, 39, 21,22,40,42 డివిజన్ లలోని పలు సమస్యలను వివరించగా కమిషనర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు విషయం తెలియ చేసి సమస్యలను త్వరిత గతిన ప్రరిష్కరించాలని తెలిపారు . సమస్యల పైన స్పందించిన మునిసిపల్ కమీషనర్ కి భారతీయ జనతా పార్టి 1 వ పట్టణం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా , జిల్లా నాయకులు బండ్ల రిగాన్ ప్రతాప్ , పొట్టిమూతి జనార్దన్ , మండల నాయకులు పాలేపు రాము , పొట్టిమూతి వాణి , వెగ్గలం జగదీష్ , కడుదుల ప్రభాకర్ , బాలి బిందు , నాయకులు సూర్యప్రకాష్ , కృపాకర్ లు తదితరులు పాల్గొన్నారు .